



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 1, సెప్టెంబర్, 2025




- పుట్టగొడుగుల్లా గ్రామీణ వైద్య కేంద్రాలు
- చెలరేగిపోతున్న ఆర్ఎంపిలు
- స్థాయికి మించి వైద్యసేవలు అందిస్తున్న వైనం
- పట్టించుకోని వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు

## చదివింది చారెడు.. చికిత్సలు బారెడు!

అశ్వారావుపేట రూరల్, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలో ఆర్ఎంపీ (గ్రామీణ వైద్యులు)లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. గతంలో గ్రామానికి ఒక్క ఆర్ఎంపీ వైద్యుడు ఉంటే గగనం.. అలాంటిది ప్రస్తుతం ప్రతి గ్రామానికి 3 నుంచి 5 చొప్పున ఆర్ఎంపీలు ఉన్నారు. వీరు చదివింది చారెడు.. కానీ వీరు చేసే చికిత్సలు మాత్రం బారెడు.. అనేలా ఉంటున్నాయి. ఆర్ఎంపీలు చేసే చికిత్సలు పెద్దపెద్ద చదువులు చదివిన డాక్టర్లే కొన్ని సమయాల్లో చేయాలంటేనే జంకుతారు.కానీ వైద్య విద్యను కూడా చదవని ఆర్ఎంపీలు తమ స్థాయికి మించి రోగులకు వైద్య చికిత్సలు అందిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో వీరు చేసే చికిత్సలు వికటించి రోగుల ప్రాణాల మీదకు వస్తున్నాయి. అయినా తమకు తోచిన చికిత్స చేసి రోగుల నుంచి అందినకాడికి దోచుకోవడం అలవాటుగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీల దందా జోరుగా సాగుతున్నది. వారు ఆయా దవాఖానల్లో కొన్ని రోజుల పాటు వైద్యం నేర్చుకొని (సహాయకులుగా పనిచేసి) అనంతరం ఏదో ఒకచోట క్లినిక్‌లు ఏర్పాటు చేసుకొని డాక్టర్లుగా చలామణి అవుతున్నారు. 2వ పేజీలో...



## సాగు సాగేదెలా..?

- పంటకు నోచుకోని పంట భూములు
- పెట్టుబడులే తప్ప రాబడి లేదంటున్న కర్షకులు
- గత నాలుగు సంవత్సరాలుగా ఇదే తంతు
- సమస్యకు పరిష్కారం చూపాలంటున్న రైతన్నలు

వివరాలు 2 లో..

కల్లూరు(తల్లాడ)సూర్య మేజర్ న్యూస్ : వర్షాలు, సాగునీటి సౌకర్యాలు లేకపోవడం,నీటి వనరులు మరమ్మత్తులకు నోచుకోకపోవడం, భూమి నిస్సారంగా మారటం,సేద్యానికి అనువుగా లేకపోవడం వంటి కారణాలతో మాత్రమే పంట భూముల్లో సాగు చేయలేని పరిస్థితులను సాధారణంగా చూస్తూ ఉంటాం.ఇందుకు పూర్తి భిన్నంగా తమ చుట్టూ పచ్చని భూముల్లో పంటలు పండుతున్న తాము మాత్రం ఉన్న భూమిలో సాగు చేయలేని దుస్థితి ఆ గ్రామ రైతులది.చూసి మురవా.. చెప్పుకొని ఏడవ అనే సామెతకు సరితూగేలా ఉంటుంది ఆ లోతట్టు ప్రాంతంలోని కర్షకులది.





- విధి నిర్వహణలో అంకిత భావం,నిబద్ధత నిస్వార్థ సేవకు మారు పేరు కస్తాల సత్యనారాయణ
- అందరి ఆదరాభిమానాలు పొందిన అలుపెరుగని ప్రజా సేవకులు
- ఘనంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ పదవీ విరమణ మహోత్సవం

## నిస్వార్థ సేవకు ఘన సన్మానం

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) : షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, డిప్యూటీ డైరెక్టర్ మరియు తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ఉద్యోగ విరమణ కార్యక్రమం ఖమ్మం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. 2వ పేజీలో...



## మోగిన ఎన్నికల నగారా

- ఏర్పాట్లుకు అధికారులు సిద్ధం
- రసవత్తరంగా స్థానిక సమరం
- ప్రధాన పార్టీల వ్యూహాలు
- బీ ఆర్ ఎస్ - కాంగ్రెస్ మధ్యే పోరు
- ఎన్నికల్లో మంత్రుల చక్రం
- ఎవరికి వారే గెలుపు ధీమా

6వ పేజీలో...



## భద్రాచలం వద్ద గోదావరి రెండవ ప్రమాద హెచ్చరిక

భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం వద్ద రాష్ట్రవ్యాప్తంగా కురిచిన భారీ వర్షాల కు ఎగువ ప్రాంతం నుండి గోదావరికి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరడంతో శనివారం భద్రాచలం వద్ద గోదావరి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 43 అడుగులుదాటి ప్రవహిస్తూ ఆదివారం 48 అడుగులు కు చేరుకుంది.ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు రెండో ప్రమాద హెచ్చరిక జిల్లా కలెక్టర్ జారీ చేశారు.గోదావరి ఉపనదులైన ఇంద్రావతి, ప్రాణహిత నదులు ఉప్పొంగి పెద్ద ఎత్తున నీరు దిగువకు వచ్చి గోదావరిలో చేరుతుంది ఈ క్రమంలో భద్రాచలం వద్ద గోదావరి పొంగుతుంది. ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు భద్రాచలం వద్ద గోదావరి 47.90 అడుగులకు చేరుకొని ప్రవహిస్తుంది. 2వ పేజీలో...

# సాగు సాగేదెలా?

మొదటి పేజీ తరువాయి



గత నాలుగు సంవత్సరాలుగా పెట్టుబడులే తప్ప రాబడి లేదంటున్న కల్లూరు మండలం చిన్న కోరుకొండి,తాళ్లూరి వెంకటాపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని కొంతమంది రైతులు ఎదుర్కొంటున్న సమస్యపై "నేటి దినపత్రిక సూర్య"స్పెషల్ స్టోరీ. కల్లూరు మండలం పరిధిలోని తాళ్లూరు వెంకటాపురం, చిన్న కోరుకొండి గ్రామ రెవెన్యూ పరిధిలో కొంతమంది రైతులకు తాళ్లూరి వెంకటాపురం పెద్ద చెరువు శిఖం భూములంచున లోతట్టు ప్రాంతంలో వ్యవసాయ భూములు కలవు.గతంలో వర్షాకాల సమయంలో మెరక ప్రాంతం నుండి వరద నీరు పులిమడుగు నుంచి ముత్యాలమ్మ వాగు ద్వారా చెరువులోకి నీరు చేరేది. భారీ వర్షాలు వచ్చినప్పుడు మాత్రమే వరద నీరు పంట భూములపై ప్రవహించి పంట నష్టం జరిగేది.కాలక్రమేనా భూములు రేట్లు పెరగటంతో నక్షాలో ఉన్న వాగు ఆక్రమణకు గురవడం,చెరువు అంచున ఉన్న లోతట్టు లోని కొందరు రైతులు చేపల చెరువులు నిర్మించుకున్నారు.దీంతో మిగిలిన రైతుల పరిస్థితి దయనీయంగా మారింది.వరద నీరు పూర్తిస్థాయిలో పోయే పరిస్థితి లేకపోవడంతో పంట వేసుకోలేక కొందరు,పెట్టుబడి పెట్టి వేసిన పంట చేతికి రాక మరికొందరు గత నాలుగు సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెరువులను తలపించేలా తమ భూములలో నీరు నిలబడి ఉండటంతో చేసేదేమీ లేక నిస్సాహిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.రూపాయి రాబడి లేని తమ వ్యవసాయ భూములను చూసి తమ సమస్యకు పరిష్కార మార్గం ఏమిటో అర్థం కాక సతమతమవుతున్నారు.కనీసం అధికారులైన స్పందించి తమ సమస్యకు పరిష్కార మార్గం చూపించాలని రైతన్నలు వేడుకుంటున్నారు.

# చదివింది చారెడు.. చికిత్సలు బారెడు!

మొదటి పేజీ తరువాయి

అశ్వారావుపేట మండలంలో దాదాపు 80 మంది ఆర్ఎంపీ ఆయా గ్రామాల్లో డాక్టర్లుగా చలామణి అవుతున్నారు. వీరిలో చాలా మందికి వైద్యం మీద ఎలాంటి అవగాహన లేదనే ఆరోపణలు ఉన్నాయి. మీరు అందించే చికిత్సలతో ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థాయికి మించి వైద్యం చేసే వారిపై చర్యలు తీసుకోవాలి, కానీ వైద్య, ఆరోగ్యశాఖ అధికారుల్లో కొంత మంది మామూళ్లకు అలవాటు పడి వారిని వదిలేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి? అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తేలుతుండగా గ్రామీణ వైద్యులు తమ దందాను మూడు.. పువ్వులు.. ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. స్థాయికి మించి చికిత్సలు చేసే గ్రామీణ వైద్యులపై వైద్యాధికారులు అవగాహన కల్పించి నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉన్నది. కానీ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వారిపై దృష్టి సారించడంలో విఫలం అవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## ప్రభుత్వ వైద్యులు రాందాస్‌ని సంప్రదించగా

ఇదే విషయంపై ప్రభుత్వ వైద్యులు రాందాస్‌ని సంప్రదించగా గ్రామీణ వైద్యులు కేవలం ప్రథమ చికిత్సలు మా త్రమే చేయాలి తప్పా స్థాయికి మించి వైద్యచికిత్స లు చేయరాదని. రోగులకు సంబంధించిన ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ దవాఖానకు లేదా ఎంబీబీఎస్ డా క్టర్‌కు రెఫర్ చేయాలి తప్పా గ్రామీణ వైద్యులు చికిత్సలు చేయరాదని తెలిపారు. ఇప్పటికే మండలంలో వ్యాప్తంగా స్థాయికి మించి చేసే గ్రామీణ వైద్యుల క్లినిక్‌లను తనిఖీ చేసి వారిపై చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

# ఉద్యోగవిరమణ చేస్తున్న ఉద్యోగికి సన్మానం



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**– సింగరేణి ఇల్లందు ఏరియాలో సెక్యూరిటీ డిపార్టుమెంటు నందు విధులు నిర్వహిస్తూ ఆదివారం ఉద్యోగ విరమణ చేస్తున్న కాలసాని వెంకటరామకృష్ణ ని డిజియం పర్సనల్ అజ్మీర తుకారాం పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సింగరేణి సంస్థ నందు అంకితభావంతో అకుంఠిత దీక్షతో వృత్తినే దైవంగా భావించి నీతినిజాయితీలతో వివిధ మైన్స్, డిపార్ట్మెంట్లో పనిచేసి సహోద్యోగుల, అధికారుల మన్ననల్ని పొందిన రామకృష్ణ నేడు పదవి విరమణ చేస్తున్న సందర్భంగా వారి శేషజీవితం, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విరాజిల్లాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, జూనియర్ ఇన్స్పెక్టర్ రాజేశం, ఫిట్ కార్యదర్శిలు ఇర్ప, దాట్ల వెంకటేశ్వర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం వద్ద గోదావరి రెండవ ప్రమాద హెచ్చరిక

మొదటి పేజీ తరువాయి



వర్షాలు తగ్గుముఖం పట్టిన ప్పటికి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ఎగువ ప్రాంతాలైన సతీష్ఘడ్, ఒరిస్సా రాష్ట్రాల నుండి వచ్చిన వరదలతో భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. ఎగువ ప్రాజెక్టులైన కడెం శ్రీరామ్ సాగర్, కాళేశ్వరం, సమ్మక్క సారక్క బ్యారేజ్, తదితరుల వివిధ ప్రాజెక్టుల ఎగువ నుండి భారీ గా వరద నీరు దిగువకు విడుదల చేయడంతో భద్రాచలం వద్ద గోదావరి పరవళ్లు దొక్కింది.భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహించిన గోదావరి కొంత నిలకడగాఉంది..ఎగువ నుండి వస్తున్న భారీ వరద ప్రభావంతో గంటకు వేగంగా పెరుగుతున్న నీటి ప్రవాహం తగ్గటంలో మాత్రం జాప్యం జరుగుతుందని అనుకోవాలి. పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ ప్రభావంతో నీరు దిగువకు వేగం తగ్గడంతో భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం తగ్గటంలో జాప్యం జరుగుతుంది. అత్యంత వ్యత్యాసం స్పష్టంగాకనబడుతుందని జల వనరుల శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# నిస్వార్థ సేవకు ఘన సన్మానం







మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమం తొలి పలుకులు తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు , కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మధిర నియోజకవర్గం, పి శ్రీనివాసరెడ్డి అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ), టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఇతర అధికారులు టీఈజేఏసీ, టి జి ఓ, సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన కస్తాల సత్యనారాయణ 1991 సెప్టెంబర్ 7న వాజేడు గ్రామంలో గ్రూప్ 2 వార్డెన్ గా ఉద్యోగ నియామకం జరిగింది ఉద్యోగ ప్రస్థానంలో అనేక పదోన్నతులు పొంది డిడి సోషల్ వెల్ఫేర్ గా పదవి విరమణ చేశారు విధి నిర్వహణలో అత్యంత క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఉత్తమ అధికారిగా పేరు తెచ్చుకున్న కస్తాల సత్యనారాయణ జిల్లా అధికారుల చేత మన్ననలను పొందారు. తన ఉద్యోగ జీవితంలో వివిధ హోదాలలో అధికార బాధ్యతలు స్వీకరించి నిబద్ధత గల ప్రభుత్వాధికారిగా ప్రజలతో మమేకమై తోటి ఉద్యోగస్తులతో అభిమానంతో వ్యవహరిస్తూ సోషల్ వెల్ఫేర్ శాఖను ప్రజలకు చేరువచేయుటలో కీలకపాత్ర పోషించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించటానికి అహర్నిశలు కృషి చేశారని అభినందించారు సంఘాన్ని విజయవంతంగా ముందుకు నడిపించారని అభినందించారు రైతు కుటుంబం నుంచి వచ్చిన సత్యనారాయణ వ్యవసాయం పట్ల కుటుంబ బంధాలకు ఎక్కువగా విలువలు ఇచ్చే వారిని అభినందించారు. అడిషనల్ కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కస్తాల సత్యనారాయణ జిల్లా అధికారిగా విశేషమైన సేవలు అందించారని విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దటంలో ఘనసీయమైన పాత్ర వహించారని భవిష్యత్తులో ఇదే సేవా గుణాన్ని కొనసాగించాలని చెప్పారు. ఈ కార్యక్రమాన్నిదేశించి కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో తమకు సహకరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి, అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ కి షెడ్యూల్ క్యాస్ట్ జిల్లా కార్యాలయ సిబ్బందికి, వసతి గృహ సంక్షేమ అధికారులకు, తమ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తన ఉద్యోగ విధి నిర్వహణలో తన కుటుంబ సభ్యుల సహకారం మరువలేనిదని అర్ధాంగి శ్రీమతి వసంత ని తమ కుమారులను కోడళ్లను తమ అన్న వదినలను బావ కొండబాల కోటేశ్వరరావు సహకారం వారి బావమరిది సహకారం ఎప్పటికీ గుర్తుంచుకుంటానని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీవో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంఘం వెంకట పుల్లయ్య, మహేష్, టీఎన్జీవో ఖమ్మం జిల్లా కార్యదర్శి కొనిదేన శ్రీనివాసరావు, రాష్ట్ర బాధ్యులు జయపాల్, అసోసియేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్, కస్తాల వెంకటేశ్వరరావు, టీజీవో జిల్లా ట్రెజరర్ కొండపల్లి శేష ప్రసాద్, టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్, టి సి ఓ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయకుమార్, టీజీవో అసోసియేటర్ ప్రెసిడెంట్ భానోతు దస్రు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు అమర్నేని రామారావు ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధిపతి రవిబాబు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుడికందుల జ్యోతి, ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ విజయలక్ష్మి, సిపిఓ శ్రీనివాసరావు, జిల్లా ఖజానా ఉపసంచాలకులు వెంటపల్లి సత్యనారాయణ డిఎం సివిల్ సప్లై అధికారిని శ్రీలత జిల్లా డి.సి. ఈ . ఐ.ఎస్ కనపర్తి వెంకటేశ్వర్లు మైనార్టీ డిపార్ట్మెంట్ ఆర్ సి ఓ అరుణ కుమారి కలెక్టరేట్ ఏవో కారుమంచి శ్రీనివాసరావు రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి టిజిఓ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి జి ఉషాశ్రీ కార్యదర్శి పి సుధారాణి రాష్ట్ర పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు వెంకటపతి రాజు ప్రస్తుత జిల్లా అధ్యక్షులు రాజేష్ తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బిక్కు నాయక్ డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరస్వామి పి ఆర్ టి ఓ జిల్లా అధ్యక్షులు కట్ట శేఖర్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు టి.పి.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. వెంగళరావు తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సుబ్బయ్య స్టేట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుల్లయ్య ఆల్ పెన్షనర్ యూనియన్ జిల్లా బాధ్యులు యుగంధర్ పి ఆర్ టి యు పెన్షనర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మధు వై.వి జి జి ఎల్ ఏ జిల్లా అధ్యక్షురాలు ప్రమీల రాణి కార్యదర్శి నాగేశ్వరరావు,టి. ఐ.జీ.ఎల్. ఏ రాష్ట్ర అధ్యక్షులు నయం పాషా జిల్లా బాధ్యతలు గణేష్ శంకర్ తెలంగాణ జూనియర్ లెక్చరర్ లెక్చరర్స్ అసోసియేషన్–711 మోదుగు వెంకటేశ్వర్లు జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 జిల్లా కృష్ణార్జునరావ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెల రవీంద్ర ప్రసాద్ డి ఎల్ పి ఓ రాంబాబు సూరంపల్లి రాంబాబు రమేష్ డాక్టర్ హరీష్ మంజుల శారద అరుణకుమారి బాలాజీ వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు తాజుద్దీన్ నాగేంద్ర కుమారి, వెక్కిరాల శ్రీనివాస్, నెల్లూరీ నాగేశ్వరరావు కంభం తిరుపతిరావు, విజయ, కోమలి, వెంకటరెడ్డి, అస్లాం, రాకేష్ గెజిటెడ్ అధికారులు నాన్ గెజిటెడ్ అధికారులు హాస్టల్ వెల్ఫేర్ సిబ్బంది విద్యార్థి సంఘ నాయకులు మీడియా మిత్రులు కుటుంబ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వరదల్లో నష్టపోయిన చిరు వ్యాపారులను ఆదుకోవాలి





**సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి**

**ప్రజా సమస్యల పరిష్కారామే లక్ష్యంగా సిపిఎం అధ్యయన యాత్రలు**

**భద్రాచలం ఆర్ సి సూర్యా (మేజర్ న్యూస్) –** గోదావరి వరదలకు నష్టపోయిన చిరు వ్యాపారులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బాల నర్సారెడ్డి కోరారు. గోదావరి ముప్పు, ముంపు ప్రాంతాల్లో ఆదివారం సిపిఎం జిల్లా నాయకులు బాల నర్సారెడ్డి ఆధ్వర్యంలో సిపిఎం బృందం పర్యటించింది. ఈ క్రమంలో గోదావరి వరదల్లో నష్టపోయిన చి రు వ్యాపారస్తులను కలిసి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతర బాల నర్సారెడ్డి మాట్లాడారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడంతో గత రెండు నెలలుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో భద్రాచలం వద్ద గోదావరి ఉప్పొంగి లోతట్టు ప్రాంతాల ప్రజలు వరదల్లో నష్టపోయారని తెలియజేశారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనానికి వచ్చే యాత్రికుల మీద ఆధారపడి గోదావరి ఒడ్డున జీవించే సుమారు 80 మంది చిరు వ్యాపారులు వరదలు నష్టపోయారని వీరిని ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయం, నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలని సిపిఎం బృందం డిమాండ్ చేసింది. ఓకే నెలలో గోదావరి మూడుసార్లు వచ్చిందని, దీనితో భద్రాచలం వద్ద నీటిమట్టం 45 అడుగుల నుండి 51.90 అడుగులు 47 అడుగులు వద్ద ప్రవహించింది.. దీంతో ఏజెన్సీ లోతట్టు ప్రభావిత ప్రాంతాల వ్యవసాయ రైతులు వేసిన పంటలు నష్టపోయి గోదావరి ప్రభావంతో భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం అస్తవ్యస్తంగా మారుతుందని, జూన్, జూలై,ఆగస్టు వచ్చిందంటే గోదావరి ముంపు బాధితులు వణికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఏ ప్రభుత్వము అధికారంలో ఉన్న భద్రాచలం పట్టణ ప్రజలకు ఈ ప్రాంతానికి శాశ్వతమైన పరిష్కారము చూపించడం లేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. దీనితో చిరు వ్యాపారస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పెరిగినప్పుడల్లా వారి దుకాణాలను పైకి మోసుకొస్తూ తగ్గినప్పుడల్లా మరలా కిందకి దించుతూ ఈ విధంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వారికున్నటువంటి జీవనాధారం మొత్తం దెబ్బతిన్నదని దీని వలన కుటుంబాలు గడవడం కూడా కష్టంగా ఉందని కనుక వీరిని ప్రభుత్వ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు, ధనకొండ రాఘవయ్య, శాఖ కార్యదర్శి శ్రీను ,ఆది, పోసి, సభ్యులు రమణ ,వెంకన్న ,గంగ, భవాని, కుమారి, స్థానిక చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

# జై గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం







**భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**స్వామివారికి అశేష పూజలు నిర్వహించిన భక్తులు**

**కన్నుల పండుగగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర**

**డప్పు వాయిద్యాలు భక్తి గీతాలు కోలాటంతో గణేష్ శోభాయాత్ర**

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** జై గణేష్ ఉత్సవ కమిటీ 2025 ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం బాలు పంతులు రైస్ మిల్ బజార్ లో ఏర్పాటు చేసిన జై గణేష్ ఉత్సవ కమిటీ 2025 నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదు రోజులపాటు గణనాథుడికి విశేష పూజలు నిర్వహించారు. ఐదు రోజులపాటు పలు జంటలు స్వామివారి పీటలపై కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నవరాత్రులను పురస్కరించుకుని ఈ ఐదు రోజులు పాటు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కన్నుల పండుగగా గణనాథుడి నిమజ్జన శోభాయాత్ర ఐదు రోజులపాటు విశేష పూజలు అందుకున్న గణనాథుడు నిమజ్జనానికి శోభాయాత్రగా బయలుదేరాడు శోభాయాత్ర ముందు భక్తులు మేళ తాళాలతో పాటు భక్తి గీతాలు, నృత్యాలు, చేస్తూ స్వామివారికి శోభాయాత్ర నిర్వహించారు. జై గణేష జై జై గణేశా అంటూ మళ్లీ వచ్చే ఏడు రావయ్యా అంటూ గణనాథుడిని గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ ఐదు రోజులు పాటు గణనాథుడికి విశేష పూజలను పురోహితులు విప్పర్ల వేణు శర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు మహిళలు, చిన్నారులు, గ్రామ పెద్దలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్ యూనియన్ (ఐఎఫ్టియు) ఇల్లందు మండల కమిటీ సమావేశం ఆదివారం ఇల్లందు ఐఎఫ్టియు కార్యాలయంలో మండల నాయకురాలు ఈసం అరుణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలోఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తొగర సామెల్,డి.ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 7న హైదరాబాద్లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. పంచాయతీ కార్మికులు గ్రామాలను శుభ్రపరుస్తూ గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామపంచాయతీలలో చాలీచాలని వేతనాలతో కార్మికులు విధులను నిర్వహిస్తూ కుటుంబ పోషణ భారం అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం



కల్పించాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ జరుగు సదస్సును గ్రామ పంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా కమిటీ అధ్యక్షులు రావూరి ఉపేందర్‌రావు, తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఇల్లందు మండల కార్యదర్శి తొగర సామెల్ గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ మండల నాయకులు చింతల భాగ్యమ్మ, భానోత్ భీముడు, భూక్య తిరుపతి, రామిశెట్టి నరసింహారావు, ప్రవీణ్,మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** శ్రీ వరసిద్ధి వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ అంబేద్కర్ కాలనీలోని ఏర్పాటుచేసిన గణేశుని మండపం వద్ద ఐదో రోజు దయాకర్ చారి లక్ష్మీ ప్రసన్న దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం భక్తులు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** గుండాల మండల కేంద్రంలో సుభాష్ నగర్ వరసిద్ధి వినాయకుడి మండపం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సుభాష్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 5వ రోజు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత కోడూరి శ్యామ్, సువర్ణ దంపతులు, సుభాష్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ తల్లిని దూషించిన రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ఖండించిన బీజేపీ



**బీజేపీ రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం**

**మహిళల విలువ తెలియని రాహుల్ గాంధీ స్త్రీజాతికి క్షమాపణలు చెప్పాలి**

**భాజపా ఇల్లందు మండల అధ్యక్షులు భట్టు రమేష్**

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** భారతదేశ ప్రధానమంత్రి మోదీ మాతృమూర్తిని దూషించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వైఖరికి నిరసనగా ఆదివారం ఇల్లందు మండలంలోని రొంపెడు చెక్పోస్ట్ సెంటర్‌లో బిజేపీ మండల అధ్యక్షులు భట్టు రమేష్ ఆధ్వర్యంలో భాజపా శ్రేణులతో కలిసి రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భట్టు రమేష్ మాట్లాడుతూ మోడీ మాతృమూర్తిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ స్త్రీ అంటే విలువ తెలియని అజ్ఞాని అని ఆయన వ్యాఖ్యలకు భేషరతుగా స్త్రీజాతికి క్షమాపణలు చెప్పాలని భట్టు రమేష్ డిమాండ్ చేశారు. ఒక అగ్రపార్టీ నాయకత్వ హోదాలో ఉండి ఓమాతృమూర్తిపై అలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. ఇంకోసారి ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బానోత్ రమేష్, ఆంజనేయులు, చాట్ల కృష్ణ, రమేష్, యువమోర్చ అధ్యక్షులు రాహుల్ నేత, నాయకులు పండు, నరసింహారెడ్డి, ప్రశాంత్, భజరందళ్ బొడ్డుపెల్లి అఖిల్, గోరక్షక్ సతీష్ నాయుడు, విశ్వహిందూ పరిషత్ జానకిరామ్, రజత్, నాగరాజు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవస్థానం ఈవోకు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేతలు



**భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్‌న్యూస్) –** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవోగా నూతన బాధ్యతలు చేపట్టిన కె, దామోదర్‌ను బిజెపి రాష్ట్ర నేత కుంజా ధర్మ పార్టీ శ్రేణులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి, పూలబొకే అందించి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్) –** ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు, భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు, భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు. కావున జిల్లా ప్రజలందరూ తమ డివిజన్ పరిధి ప్రకారం సంబంధిత కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించి, భూసమస్యల పరిష్కారానికి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అధిక వర్షపాతం ఉన్నందున ప్రజల సౌకర్యార్థం ఈ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ఘనంగా గణనాథుడి నిమజ్జనం వేడుకలు





**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ జిన్నెలగూడెం, అంబేద్కర్ కాలనీలో గ్రామంలో ఏర్పాటుచేసిన వినాయకుడి మండపం వద్ద గణనాథుడు ఐదు రోజులపాటు అత్యంత ఘనంగా భక్తులు భక్తిశ్రద్ధలతో శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కమిటీ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జిన్నెలగూడెంలో జరిగిన వేలం పాటలో అత్యంత వైభవంగా పూజలందుకున్న లడ్డును వేమూరి నరసింహారావు ధనమ్మ దంపతులు రూ 5016లకు,అలాగే కలుశం పాట ఉల్లోజు భరత్ కవిత దంపతులు రూ 4216, అదేవిధంగా అంబేద్కర్ కాలనీలో కీసరి బాబు,సుజాత దంపతులు రూ 7016 లకు, దయాకర్ లక్ష్మీ ప్రసన్న దంపతులు రూ 3100 లకు కలశాన్ని కైవసం చేసుకున్నారు. అనంతరం గణనాథుడు విగ్రహాన్ని డప్పు వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల్లో శోభయాత్ర నిర్వహించి గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగవిరమణ చేస్తున్న ఉద్యోగికి సన్మానం



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్న్యూస్)–** సింగరేణి ఇల్లందు ఏరియాలో సెక్యూరిటీ డిపార్టుమెంటులో విధులు నిర్వహిస్తూ ఆదివారం ఉద్యోగ విరమణ చేస్తున్న కాలసాని వెంకటరామకృష్ణని డిజియం పర్సనల్ అజ్మీర తుకారాం పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ నందు అంకితభావంతో అకుంఠిత దీక్షతో వృత్తినే దైవంగా భావించి నీతినిజాయితీలతో వివిధ మైన్స్, డిపార్ట్మెంట్లో పనిచేసి సహోద్యోగుల, అధికారుల మన్ననల్ని పొందిన రామకృష్ణ నేడు పదవి విరమణ చేస్తున్న సందర్భంగా వారి శేషజీవితం, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విరాజిల్లాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, జూనియర్ ఇన్స్పెక్టర్ రాజేశం, ఫిట్ కార్యదర్శిలు ఇర్ఫ, దాట్ల వెంకటేశ్వర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జిల్లా పర్యటనను జయప్రదం చేయాలి







### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

**టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)–** కేటీఆర్ జిల్లా పర్యటనను జయప్రదం చేయాలనీ, రానున్న స్థానిక ఎన్నికల్లో గానీ, మిగతా ఏ ఎన్నికలైన బీఆర్ఎస్ పార్టీ సునామీలా వచ్చి గెలుస్తుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ అన్నారు. మండల కేంద్రంలో ఇల్లందు నియోజవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ బానోత్ హరిప్రియ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంఆదివారం నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈనెల 10,11 తేదీల్లో రెండ్రోజులపాటు జిల్లాలో పర్యటించనున్నారని, కేటీఆర్ పర్యటను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు సీతారామ నిళ్లు భద్రాది జిల్లాలో లేకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ మాత్రమేనని అన్నారు. రైతుల కష్టాలను చూస్తున్నారని, కేసీఆర్ ఉన్నప్పుడు ముందుచూపుతో ఏ ఇబ్బంది లేకుండా చేశాడని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలుగాని హామీలు ఇచ్చి గద్దెనెక్కి నేడు అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గుడె చేస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. గ్రామాల్లోని బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ చేసిందేటని అడిగితే చాలని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారని తెలపారు. గ్రామాల్లోని ప్రజ కాంగ్రెస్ ఎందుకు ఓటేశామని భాదపడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో స్థాని ఎన్నికల్లో పోటీల్లో అభ్యర్థులు కరువయ్యారన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు కలిసికట్టుగా ఉంచి బీఆర్ఎస్ జెండా రెపరెపలాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇల్లందులో 100 పడకల ఆసుపత్రి ఇచ్చింది కేసీఆర్ అని, ఇప్పుడున్న ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్లు పేర్కొంటున్నారని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రి అన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రతినిధులపై కేసులు పెడుతున్నారని, కేసులక బెదిరింపులకు బయపడమన్నారు. గతంలో శంకుస్థాపన చేసిన వాటిని కూల్చి వాటినే మళ్ళీ చేస్తున్నారని విమర్శించారు. కేటీఆర్ పర్యటన అంటేనే కాంగ్రెస్ నాయకులకు వెన్నులో వణకు పడుతుందని అన్నారు. ఈ సన్నాహక సమావేశంలో జిల్లా మాజీ గ్రంథాలయల చైర్మన్ దిండిగాల రాజేందర్, బీఆర్ఎస్ నాయకులుజిల్లా మాజీ గ్రంథాలయల చైర్మన్ దిండిగాల రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు దేవీలాల్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కామేపల్లి చిదంబరం, టేకులపల్లి మండల అధ్యక్షులు బొమ్మెర వరప్రసాద్, ఇల్లందు వైస్ ఎంపీపీ ప్రమోద్, ఇల్లందు మండల అధ్యక్షులు శీలం రమేష్, బయ్యారం మండల అధ్యక్షులు గణేష్, కామేపల్లి అధ్యక్షులు అచ్చయ్య, గార్ల అధ్యక్షులు లక్ష్మణ్, బీఆర్ఎస్ ఇల్లందు టౌన్ నాయకులు సీలివేరు సత్యనారాయణ, జేకే శ్రీను, వెంకటేశ్వర్లు, టేకులపల్లి ప్రధాన కార్యదర్శి బోడబాలు, బీఆర్ఎస్ నాయకులు రాధ, సత్యనారాయణ, కంభంపాటి రేణుక, ఆమెడ రేణుక, ధనలక్ష్మి, బానోత్ రామా నాయక్, అప్పారావు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగుల పదవి విరమణ కార్యక్రమంలో మడత







**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్న్యూస్) –** సింగరేణి ఇల్లందు ఏరియా జేకే ఓసీలో ఈపీ ఆపరేటర్గా విధులు నిర్వహించిన కుమార్ సింగ్(భోళా), సత్యనారాయణ, లక్ష్మణ్ ఆదివారం పదవీ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో జేకే ఓసీలో ఆదివారం ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమానికి ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, జననేత మడత వెంకట్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు పదవీ విరమణ చెందుతున్న సత్యనారాయణ, లక్ష్మణ్, కుమార్ సింగ్ భోళాలకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో 38 సంవత్సరాలు సేవలందించి ఇల్లందు జెకె మెయిన్ ఓసిలో ఈపీ ఆపరేటర్ గా విధులు నిర్వర్తించి అధికారులు, కార్మికులందరి మన్ననలు పొందిన వ్యక్తి కుమార్ సింగ్ అని మడత కొనియాడారు. నేడు పదవీ విరమణ చెందుతున్న వీరికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని శేషజీవితాన్ని కుటుంబంతో సంతోషకర వాతావరణంలో గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మికులు, మడత అనుచరులు, ఏక్తా హౌస్ టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా గణేశ్ నిమజ్జనం ఉత్సవం

### వేలంలో లడ్డూ, బైక్ ర్యాలీ, అన్నదానం

### ఆనందోత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** పాల్వంచలోని నెహ్రూనగర్ నారాయణ పాఠశాలలో ఆదివారం గణేష్ నవరాత్రుల సందర్భంగా వినాయకుని నిమజ్జనం కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించబడింది. విద్యార్థులు శ్లోకాలు పఠిస్తూ, "గణపతి బప్పా మోరియా" నినాదాలతో బైక్ ర్యాలీగా సాగి నిమజ్జన కార్యక్రమాన్ని ముగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గణపతి లడ్డు వేలంలో ఉపాధ్యాయురాలు పద్మ విజేతగా నిలిచారు. అనంతరం అన్నదానం నిర్వహించగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కుటుంబసభ్యులు పాల్గొని భక్తిశ్రద్ధలతో గణపతిని వీడారు. డిజిఎం రమణా రెడ్డి మాట్లాడుతూ ఈ ఉత్సవాలు కులమతాలకు అతీతంగా జరిగి సమాజానికి ఐక్యతను చాటిచెప్పాయని అభిప్రాయపడ్డారు. ఖమ్మం ఏజిఎం రాంకీ మాట్లాడుతూ ప్రజలు భక్తి మార్గం ద్వారా శాంతియుత జీవితాన్ని గడిపే అవకాశాలు ఎక్కువవుతాయని చెప్పారు. ఈ ఉత్సవంలో ఆర్ఐ క్రాంతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూరేటి నరసింహారావు, ఉపాధ్యాయులు రామకృష్ణ, పద్మ, మల్లేష్, సుజిత్, దీప్తి, రవీంద్ర, శ్వేత, శైలజ, రహీమా, అఖిల, ఏవో వీర, పీఈటి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం సూపరిడెంట్ విజయ కుమారి సేవలు మరువలేనివి



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తెలంగాణ చిన్న తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సూపరిండెంట్ గా పనిచేస్తున్న కే. విజయ కుమారి.. ఆదివారం పదవి విరమణ పొందారు. దేవస్థానం కార్య నిర్వహణ అధికారి కొత్తూరు జగన్మోహన్ రావు, ఆధ్వర్యంలో పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. గ్రానైట్ అధినేత తుళ్లూరి కోటేశ్వరరావు దంపతులు హాజరయ్యారు. ఆమెను శాలవతో ఘనంగా సన్మానించారు. ఆలయ అర్చకులు దేవస్థానం సిబ్బంది శేష వస్త్రములు పూలదండలతో సత్కరించారు. విజయ కుమారి వివిధ హోదాలో పనిచేసి పదవీ విరమణ పొందడంతో ఆమె సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి కొత్తూరు జగన్మోహన్ రావు, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,జిల్లా అర్చకుల సంఘం అధ్యక్షులు వీరభద్ర శర్మ, తోటకూర వెంకటేశ్వర్లు, ఎస్వీ కృష్ణ చార్యులు, రామశర్మ, దేవస్థానం అర్చకులు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ మృతి సంతాపం తెలియజేసిన మాజీ మంత్రి



**సూర్య ప్రతినిధి, ఖమ్మం**
రఘునాథపాలెం మండలం లచ్చిరాంతండా మాజీ సర్పంచ్ భబీచంద్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. మృతి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భబిచంద్ మరణం కుటుంబానికి,బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. పువ్వాడ తరపున చిరుమామిళ్ల రవికిరణ్ అంత్యక్రియలకు హాజరై వారి కుటుంబ సభ్యులకు ఓదార్చి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు మాధంశెట్టి హరిప్రసాద్,మాజీ సర్పంచ్ మెంటం రామారావు,మాజీ ఎంపిటీసీ జానా,చిన్న నరసింహారావు, తాత వెంకటేశ్వర్లు,నాయకులు రాంబాబు,రాజేష్,బాల,చిన్నా,శ్రీను,శంకర్,బద్దు, బాబురావు,కృష్ణ పాల్గొన్నారు,



# సామాజిక కోణంలో విద్యా సేవలను విస్తరింపచేసి మన్ననలు పొందాలి..

-హ్యాపీ బర్త్ డే టూ యూ మహమ్మద్ ఇర్షద్..:: డాక్టర్ కూరపాటి ప్రదీప్, TWJF జిల్లా నేతలు సయ్యద్ ఖదీర్, శ్రీనివాసరెడ్డి.
-ఖమ్మంలో ఘనంగా గ్లోబల్ రెయిన్ బో పాఠశాల అధినేత మహమ్మద్ ఇర్షద్ జన్మదిన వేడుకలు..

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు సామాజిక కోణంలో రాయితీ విధానంలో విద్యాబోధనలు అందించి విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలు పొందాలని ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు వైద్యరత్న అవార్డు గ్రహీత డాక్టర్ కూరపాటి ప్రదీప్, TWJF జిల్లా నేతలు సయ్యద్ ఖదీర్, శ్రీనివాసరెడ్డి, సుగుణ హాస్పిటల్ అధినేత ధనాల ప్రసాద్ అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గ్లోబల్ రెయిన్బో పాఠశాల అధినేత మహమ్మద్ ఎర్షాద్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి.. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి పట్టణంలో తన మిత్రులు అజీజ్, కోదాడలో లక్ష్మణ శర్మ లు పలు అనాథ శరణాలలో పఅన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.. ఖమ్మం నగరంలో కూడా ఆయన బర్త్డే వేడుకలు మహోన్నతంగా జరిగాయి.. గ్లోబల్ రెయిన్ బో పాఠశాల అధినేత, విద్యావేత్త మహమ్మద్ ఎర్షద్.. ఇలాంటి జన్మదినోత్సవ వేడుకలు మరెన్నో జరుపుకోవాలనిఖమ్మంలోని మమతా రోడ్ లో గల జాజూ ఫ్యామిలీ రెస్టారెంట్ లో మిత్రులు, శ్రేయోభిలాషులు, జర్నలిస్టులు, ప్రముఖ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ యువనేతల సమక్షంలో బర్త్ డే వేడకలు అంబరాన్నంటాయి.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహమ్మద్ ఇర్షద్..ఆయు ఆరోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వెలసిల్లాలని, నిరుపేద విద్యార్థులకు రాయితీ విధానంలో అమలుచేస్తున్న విద్యా సేవలను మరింత విస్తరింప చేయాలని వారు ఆకాంక్షించారు. పదో తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులను సాధించి, కూసుమంచి ప్రాంతాన్ని ఖమ్మం నగరంలొ గల కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా అత్యుత్తమ ఫలితాలను కైవసం చేసుకున్న గ్లోబల్ రెయిన్బో పాఠశాల అధినేత మహమ్మద్ ఇర్షాద్ సేవలను వారు కొనియాడారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి



వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జానీపాషా, షకీల్,అజీజ్, కోటి, రాజేంద్ర మూర్తి, అల్ సాద్ , బాలకృష్ణ , మునాఫ్ , రిషి , అజీజ్ , గఫూర్ , రఫీ , షకీల్ ,ఆంధ్రజ్యోతి విలేకరి ఋషి, మూర్తి, వి6 వీడియో జర్నలిస్ట్ అర్షద్, గఫూర్, ఖమ్మం నగర ముస్లిం మైనార్టీ నేతలు, ప్రభుత్వ, ప్రైవేటు విభాగాల ఉద్యోగులు శ్రేయోభిలాషులు జర్నలిస్టులు ఉన్నారు.

**గ్లోబల్ రెయిన్బో స్కూల్లో ఘనంగా తెలుగు భాష, క్రీడా దినోత్సవం.**
కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళశాలలో జాతీయ క్రీడ, తెలుగు భాషా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి పంతులు, ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ మాట్లాడుతూ.. తెలుగు భాష దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం రోజునే తన జన్మదినోత్సవం కావడం సంతోషదాయకమని, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు ఔన్నత్యం, ప్రశస్థి, తెలుగు సాహిత్యాన్ని వ్యవహారిక భాషలో రాయడానికి గిడుగు రామ్మూర్తి విశేష కృషి చేసినట్లు కొనియాడారు. ఆటలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమన్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అదేవిధంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పదవతరగతి విద్యార్థులు 585 మార్కులుసాధిస్తే 50% ఫీజు రాయితీ ఇస్తానని తన జన్మదినోత్సవం సందర్భంగా కరస్పాడెంట్ ప్రకటించారు. జీవితంలో ఎదుగుదలకు ప్రధానంగా క్రమశిక్షణతో కూడిన అలవాట్లే ఉన్నతులుగా ఎదగటానికి దోహద పడతాయన్నారు. ఆదర్శవంతుల జీవితాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఎన్ని కష్టాలు వచ్చినా పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా టీచర్లు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి, స్కూల్ ఇంచార్జి జహ్నవి పాపారావు, నజియా, పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.




# తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ రాహుల్ గాంధీ కి లేఖ

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**




ఖమ్మం నగరం లో అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు లోక సభ ప్రతిపక్ష నాయకుడు సీనియర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీకి పోస్ట్ కార్డ్ పై మన తెలంగాణ ఉద్యమ కారుల కి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైనా ప్రతి తెలంగాణ ఉద్యమ కారుడికి 250 చదరపు గజాల స్థలాన్ని ,గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు నగదుని ,పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని తమ మానిఫెస్టో లో పొందుపరచటం జరిగింది. ఈ హామీలను అమలుచేయాలని రాసి పోస్ట్ బాక్స్ లో వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా కే .వి. కృష్ణారావు ,ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , అర్వపల్లి విద్యాసాగర్ ,పగడాల నరేందర్ , బచ్చల పద్మచారి , షేక్ నాగులు మీరా , సయ్యద్ బురాన్, బాలిని భాస్కర్ రెడ్డి,భూక్యా శ్రీనివాస్ నాయక్ ,బాథావత్ రాంబాబు, గోపయ్య గౌడ్, దొడ్డ శ్రీనివాస్ రెడ్డి,అజ్మీరా వీరన్న, యాకూబ్, పెళ్ళూరు విజయ్ కుమార్,అల్లిక సంతోష్ యాదవ్, రెడ్డబోయిన వరలక్ష్మి, కొరివి ధనలక్ష్మి, నారపొంగు సైదులు ,కడియాల వెంకటి,లంజపెల్లి బాబు,నాగేశ్వరరావు, కామని అనంత లక్మి, ధనలక్మి, స్వరూప, కమలమ్మ,ఆకారపు కృష్ణవేణి, యాకలక్మి, తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ వర్సిటీ డిగ్రీ ప్రవేశ గడువు సెప్టెంబర్ 12 వరకు పెంపు

– మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంబేద్కర్ స్టడీ సెంటర్ కో–ఆర్డినేటర్ డాక్టర్.శీలం.ఇందిర

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
బీ.ఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ కోర్సుల్లో చేరడానికి ప్రవేశ గడువును ఈ నెల 12వ తేది వరకు పెంచినట్లు మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంబేద్కర్ స్టడీ సెంటర్ కో–ఆర్డినేటర్ డాక్టర్.శీలం. ఇందిర ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్, పాలిటెక్నిక్ , డిప్లమా, ఐటిఐ పాస్ అయిన విద్యార్థినీ విద్యార్థులు సంబంధిత సర్టిఫికెట్లతో మీసేవలో గాని,టీఎస్ ఆన్లైన్లో కానీ అప్లై చేసుకోవాలి ఆమె తెలియజేసారు. మరిన్ని వివరాల కోసం 9553359879,9666366833 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.





# మోగిన ఎన్నికల నగారా

- -ఏర్పాట్లు కు అధికారులు సిద్ధం
- -రసవత్తరం గా స్థానిక సమరం
- -ప్రధాన పార్టీల వ్యూహాలు
- -బీ ఆర్ ఎస్ - కాంగ్రెస్ మధ్యే పోరు
- -ఎన్నికల్లో మంత్రుల చక్రం
- -ఎవరికి వారే గెలుపు ధీమా

**ఖమ్మం, ఆగస్టు 31 ( సూర్య బ్యూరో):**

రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నగరా మోగింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల తో ఖమ్మం జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమై స్థానిక ఎన్నిక ఏర్పాట్లు కు సర్వం సిద్ధమవుతోంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగాన్ని ఆదేశించడం తో స్థానిక ఎన్నికల ఏర్పాట్లు కు కార్యాచరణ సిద్ధం చేసేందుకు కదులుతున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో వచ్చేనెల 6న మండలాల వారీగా పోలింగ్ కేంద్రాల జాబితా ను ప్రకటిస్తారు 8న జిల్లాలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించే అవకాశం ఉంది. సమావేశం లో పార్టీల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను తీసుకుని, పరిశీలన తర్వాత ఓటర్ల తుది జాబితా ప్రకటిస్తారు. ఖమ్మం జిల్లాలో 571 గ్రామ పంచాయతీ లకు 5,214 వార్డులున్నాయి. 8,2690 ఓటర్లకు 5214 పోలింగ్ కేంద్రాలున్నాయి. అయితే పెరిగిన ఓట్ల కనుగు ణంగా పెంచే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే ఎన్నికల కమిషన్ ఆదేశాలతో జిల్లాలోని అన్ని రాజకీయ పక్షాలు ఎన్నికలకు సమాయాత్తమ వుతున్నాయి. అయితే ముందే ఊహించి ఇప్ప టికే ప్రధాన రాజకీయ పక్షాలు క్షేత్ర స్థాయిలో ఎన్నికల కు సిద్ధమ య్యాయి. రాష్ట్రంలో బీ ఆర్ ఎస్ 10ఏళ్ళ పాలన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరగబోతున్న స్థానిక సమరం ఎంతో ప్రతిష్టా త్మకంగా కాబోతున్నందుకు సర్వం ఉత్కంఠ త రేపుతోంది. రాష్ట్రంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం పడిపోయి కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత జరుగుతున్న ఈ స్థానిక ఎన్నికలను ప్రధాన పార్టీలన్నీ ప్రతిష్ట త్మకంగా తీసుకున్నాయి. ఈసారి బీ ఆర్ ఎస్, అధికార కాంగ్రెస్ పార్టీల మధ్య పోరు తీవ్రంగా ఉండే పరిస్థితులున్నాయంటున్నారు. ఈ నేపథ్యంలో పోటీ నువ్వా నేనా అన్న విధంగా ఉండే అవకాశం ఉంది. ఇప్పటికే ప్రధాన పార్టీల నేతలు మెజార్టీ స్థానాలు మావెనంటూ గెలుపు ధీమాను వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా బీ ఆర్ ఎస్ పార్టీ మరింత ఆశ పెట్టుకుంది. కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకత తమకు ఖచ్చితం గా లాభిస్తుందనే గంపేడాశతో బీ ఆర్ ఎస్ పార్టీ వుంది. ప్రజల్లో ముఖ్యంగా రైతుల్లో ప్రభుత్వం పై వ్యతిరేకత ఉందని , తప్పక అది తమకు అవకాశం గా మారుతుందనే ఆశతో ఆ పార్టీ శ్రేణులున్నాయి. అయితే దీనిని అధికార కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాత్రం తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఇచ్చిన వాగ్దానాలు దాదాపుగా నెరవే ర్చామని , మిగిలిన వాటిని కూడా ప్రాధాన్యతా క్రమంలో అమలు చేస్తు న్నందున ప్రజలు తమ పార్టీనే ఆదరిస్తారని కాంగ్రెస్ శ్రేణులు ఖరా ఖండిగా చెబుతున్నాయి. తామే అఖండ విజయాన్ని సొంతం చేసుకు ంటామని మంత్రులు కూడా ధీమాగా ఉన్నారు. బీసీ రిజర్వేషన్ వంటి అంశాలు తమకు అనుకూల ఫలితాలు ఇస్తాయంటున్నారు. ఈసారి జిల్లాలో ఎక్కువ స్థానాలు ఏకగ్రీవం చేసి సత్తా చాటలని కూడా మం త్రులు ప్రయత్నస్తున్నారు. బీ ఆర్ ఎస్ కు చెక్ పెట్టి, జిల్లాలో అన్ని చోట్లా కాంగ్రెస్ జెండా ను ఎగురవేయాలని ఆ పార్టీ వ్యూహాత్మకంగా ముం దుకు సాగుతుంది. ఇప్పటికే ఈ విషయం లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఖమ్మం ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారు. జిల్లా ఫలితాలు రాష్ట్రాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉండడంతో మంత్రులు ప్రతిష్టత్మాకంగా తీసుకుని చక్రం తిప్పుతారని అంటున్నారు. ఇదిలా ఉంటే మరోవైపు ఉమ్మడి కమ్యూనిస్ట్ పార్టీలు కూడా తమ ఓటు బ్యాంకు ను కాపాడుకునే పనిలో నిమగ్నమయ్యారు. మొత్తం మీద ఈసారి జిల్లాలో స్థానిక పోరు రసవత్తరం గా ఉంటుందని భావిస్తున్నారు. ఏం జరుగుతుందో వేచి చూద్దాం.

# అటు నుంచి ఇటు...!

**– రాజేశ్వరపురం గ్రామంలో 40 బీఆర్ఎస్ కుటుంబాలు కాంగ్రెస్ లోకి చేరిక**





**పాలేరు ఆర్సి/ నేలకొండపల్లి సూర్య మేజర్**

మండలంలోని రాజేశ్వరపురం గ్రామంలో ఆదివారం రాజకీయ వాతావరణం మారింది. గ్రామానికి చెందిన 40 బీఆర్ఎస్ కుటుంబాలు ఆ పార్టీకి వీడ్కోలు పలికి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ చేరికలు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో, గ్రామ కాంగ్రెస్ నాయకుడు ఎర్రబోయిన నర్సయ్య ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... మంత్రి పొంగులేటి ప్రజల కోసం రాత్రింబగళ్లు కష్టపడుతున్నారని తెలిపారు. పేదల కష్టాలు తీర్చడంలో, రైతుల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గానికి ఆయన చేస్తున్న అభివృద్ధి, సేవలే ఈ రోజు గ్రామ ప్రజలను కాంగ్రెస్ వైపు నడిపించాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో చేరిన ప్రతి కుటుంబానికి పూర్తి గౌరవం, తగిన ప్రాధాన్యం లభిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, నంబూరి రామారావు, పూర్ణ, వజ్జా శ్రీను, రమేష్, వీరయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుల వద్ద ప్రత్యేక పూజలు...

**-అన్నదానాల్లో పాల్గొన్న దయాకర్ రెడ్డి**









**ఖమ్మం (సూర్య బ్యూరో):**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ అలముకుంది. గణనాథుని నామస్మరణతో వీధులు మార్మోగి, మండపాల వద్ద భక్తుల సందోహం ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి నేలకొండపల్లి మండల కేంద్రం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సాయి ప్రభాత్ నగర్-1, సాయి ప్రభాత్ నగర్-2, కే బీ ఆర్ నగర్, పెద్ద తండా, సింహాద్రి నగర్, ఆర్ ఎస్ నగర్, సత్యనారాయణపురం, రాజీవ్ గృహకల్ప, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. అదేవిధంగా ఖమ్మం నగరంలోని బస్ డిపో రోడ్ ముత్యాలమ్మ గుడి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి, భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. మండపాల నిర్వాహకులు ముఖ్య అతిథిగా విచ్చేసిన దయాకర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గణపతి మండపాల నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సరస్వతి పూజ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం పట్టణంలోని బ్యాంకు కాలనీ నందు 55వ డివిజన్ కార్పొరేటర్ మోతరపు శ్రావణి సుధాకర్ ఆధ్వర్యంలోని సిద్ది వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం 'స్మార్ట్ కిడ్జ్ పాఠశాల' ఆధ్వర్యంలో "సరస్వతి పూజ" కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించటం జరిగింది. ఈ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్మార్ట్ కిడ్జ్ కరెస్పాండంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పాల్గొన్నారు. 200 చిన్నారులకి సరస్వతి పూజ సామగ్రి,పుస్తకాలు,పెన్నులు,సరస్వతి దేవి ప్రతిమ అందించారు.. చిన్నారులందరికీ సరస్వతి దేవి అనుగ్రహం ఉండాలని ప్రార్ధించారు.. ఈ కార్యక్రమంలో మోతరపు సుధాకర్,భాస్కర్ రావు,వేగినాటి మధు,నవీన్,ప్రసాద్,నరేష్ తదితర ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద ఎత్తున పూజలో పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
సోమవారం 01 సెప్టెంబర్ 2025

# మహా అన్న ప్రసాదం అభినందనీయం





**-నగర మేయర్ పూనుకొల్లు నీరజ**
**-రాపర్తి నగర్ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం, -12 ఏళ్లుగా మట్టి గణపతి కి పూజలు**
**-నేతృత్వ వహిస్తున్న డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

: ప్రతి ఏటా ఘనంగా జరిగే గణేష్ ఉత్సవాలు ఈసారి కూడా భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్ రమణ గుట్ట రోడ్డులో ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మేయర్ నీరజ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ నీరజ మాట్లాడుతూ అన్నదానం చేయడం ద్వారా ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడమే కాకుండా, గణపతి ఆశీస్సులు పొందుతామని మన ప్రగాఢ విశ్వాసమని తెలిపారు. అన్నదానం చేస్తే మనసుకు ఎంతో సంతృప్తి కలుగుతుందని, భక్తులు ఉత్సాహంగా వచ్చి అన్న ప్రసాదం స్వీకరించడం సంతోషాన్ని కలగజేస్తుందన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలు భక్తి, సేవా కార్యక్రమాలను ప్రతిబింబిస్తాయన్నారు. అన్ని వర్గాల ప్రజల మధ్య ఐక్యతను, మానవత్వాన్ని పెంచుతాయని తెలిపారు. భక్తులందరూ కార్యక్రమాలలో పాలుపంచుకొని లంబోదారుని అనుగ్రహానికి పాత్రులు అవటం ఆనందంగా ఉందన్నారు. పర్యావరణాన్ని కాపా డుతూ ఇక్కడ 12 ఏళ్లుగా మట్టి విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు. ఇందుకు చొరవ చూపుతున్న డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ ను మేయర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ గారు సాంబశివరావు గారు హుస్సేన్ గారుడివిజన్ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సాంకేతిక ప్రతిభకు వేదికగా ప్రియదర్శిని హ్యాకథాన్

**-ప్రియదర్శిని మహిళల కళాశాలలో ముగిసిన 24 గంటల హాకథాన్**






**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళల కళాశాలలో 24 గంటల హాకథాన్ ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థినులలో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలతో పాటు సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఈ హాకథాన్ వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మొత్తం 120 మంది విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ కళాశాలలో జరుగుతున్న 24 గంటల హాకథాన్ ఒక సాధారణ పోటీ మాత్రమే కాదు, భవిష్యత్ సాంకేతిక దిశలో విద్యార్థినులకు మార్గదర్శకమైన ఒక అద్భుతమైన అనుభవం. ఈ తరహా వేదికలు విద్యార్థినులలోని సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలు, సమస్య పరిష్కార నైపుణ్యాలను వెలికి తీసేందుకు దోహదపడతాయని , ఈ రోజు ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు సమాధానం టెక్నాలజీ ద్వారానే సాధ్యమవుతుందని, హెల్త్, ఎడ్యుకేషన్, వ్యవసాయం, పరిశ్రమ, పర్యావరణం %-% ప్రతి రంగంలోనూ కొత్త పరిష్కారాలు కావాలి, అలాంటి సరికొత్త ఆలోచనలను వెలికితీయడమే హాకథాన్ యొక్క లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఆర్ ఉపేందర్ రావు డైరెక్టర్ ఎక్యుజైర్ టెక్నాలజీస్, గుంటూరు మాట్లాడుతూ నేటి పోటీ ప్రాధాన్యత గల యుగంలో విద్యార్థులు పుస్తకాల పరిధిలోనే కాకుండా, ప్రాక్టికల్ గా సమస్యలను పరిష్కరించే సామర్థ్యం కలిగి ఉండాలని, హ్యాకథాన్‌లాంటి వేదికలు వారికి సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాకుండా బృందపాటు, నాయకత్వం, సమయ నిర్వహణ, సమస్య పరిష్కార నైపుణ్యాలను కూడా నేర్పుతాయని, ఇవే నైపుణ్యాలు భవిష్యత్తు కెరీర్ అభివృద్ధికి బలమైన పునాది అవుతాయని, ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలను నిర్వహించిన కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందనీయులని, విద్యార్థినులు ఇలాగే ప్రోత్సాహం పొంది మరిన్ని ఆవిష్కరణలతో సమాజ అభివృద్ధికి, దేశ ప్రగతికి తోడ్పడాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాని తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ 24 గంటల హ్యాకథాన్ విజయవంతంగా నిర్వహించడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకత, ఆవిష్కరణ, బృందపాటు, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తాయని, విద్యార్థులకు పాఠ్యాంశాలకతీతంగా వాస్తవ అనుభవం కల్పించడానికి సంస్థ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని

అలాగే, విద్యార్థులను సాంకేతిక ప్రతిభా సాధన వైపు ప్రోత్సహించిన చైర్మన్ గారికి, అకాడమిక్ డైరెక్టర్ గారికి, అధ్యాపక బృందానికి మరియు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. చివరగా, ఈ హ్యాకథాన్‌లో పాల్గొన్న ప్రతి విద్యార్థిని అభినందిస్తూ, వారి భవిష్యత్ విజయాల కోసం శుభాకాంక్షలు తెలిపారు. అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ 24 గంటల హ్యాకథాన్ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆచరణలోకి తేవడానికి, కొత్త ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడానికి అద్భుతమైన వేదికగా నిలిచిందని అన్నారు. ఇటువంటి పోటీలు విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అయేషా మస్రత్, అమీనా తబస్సుము, సాద్విక, నాలుగో సంవత్సరం సిఎస్ఎఐడీ రిధా, నబా, గాయత్రి , మూడవ సంవత్సరం సి ఎస్ ఎం ఎ ఐ డి ఈ సి ఈ, శ్రీ పూజిత, సమీరా , శ్రీ నాగఫణిత, రెండవ సంవత్సరం ఏఐడీ లకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు జట్లు ఏర్పరచుకుని 24 గంటలపాటు వివిధ విభాగాలలో వినూత్న ప్రాజెక్టులను రూపుదిద్దారు. చివరగా ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు ప్రదానం చేయబడ్డాయి. ఈ హాకథాన్ విద్యార్థినులలో టీమ్ స్పిరిట్, సమస్యల పరిష్కార నైపుణ్యం, సృజనాత్మక ఆలోచనలకు వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.



## రాపర్తి నగర్ 2 గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నేడ ఆదివారం







**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

భారీ అన్నదానం కార్యక్ర మం నిర్వహించటం జరి గింది. గత 20 సంవ. త్సరాలుగా నిర్విఘ్నంగా జరుగుతుంది.. ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొదిల రవికుమార్, ప్రముఖ న్యాయ వాది బండారుపల్లి గంగాధర్,తోటకూర శివయ్య మరియు శెట్టి రంగారావు ప్రారంభించారు..

ఈ అన్నదాన కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాళ్లూరి సోమయ్య, చిలకా కోటయ్య, కొక్కుల మాధవరావు, ఆకుతోట ఉపేందర్, నాంపల్లి శంకరయ్య, వెంకట నారాయణ, భావ్ సింగ్, నాగరాజు, దేవి శెట్టి వెంకటేశ్వర్లు, ఏటుకూరి కోటేశ్వరరావు, నూతక్కి నాగార్జున, మద్ది వెంకట్ రెడ్డి, భోగ పిచ్చయ్య,జివివిఎల్ నరసింహరావు, చౌడం %ష్ట్రఱ% నరసింప ారావు,మాటేటి రవి,టి జయప్రకాశ్,ఎరుకల శంకర్,సి హెచ్,విప్లవ్ ,శ్రీదేవి, సత్యావతి, ఉష, రజని మరియు భార్గవి తదితరులు పాల్గొన్నారు..

# జూలూరుపాడు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రామ్మూర్తి

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –**
మండలం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులుగా చాపలమడుగు రామ్మూర్తి ఎన్నికయ్యారు.ఆదివారం మండల కేంద్రం ఏవిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చాపలమడుగు రామ్మూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సమావేశంలో పాల్గొన్న జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ,వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు మండల నూతన అధ్యక్షులు రామ్మూర్తి కి శుభాకాంక్షలు తెలిపి స్వీట్ లు తినిపించారు.అనంతరం రామ్మూర్తి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న పార్టీ నాయకులు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీ అధ్యక్ష బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని,ప్రభుత్వం నిర్వహి స్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్తానని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీని గ్రామీణ స్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీ చేపట్టిన కార్యక్రమాలను విస్తృత ప్రచారం నిర్వహిస్తానని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతానని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకుంటామని తెలిపారు. పార్టీ గెలుపు కోసం శాయశక్తులా కృషి చేస్తానని





చాపలమడుగు రామ్మూర్తి అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయ కులు దుద్దుకూరి కృష్ణప్రసాద్, తాళ్లూరి రామారావు, బుడిపూడి ప్రభాకర్, పోతురాజు రామారావు, సిరంశెట్టి రామారావు, రాయపాటి వెంకటేశ్వర్లు, బో గిన్ని కృష్ణ, నిమ్మటూరి కనకయ్య, మాలో త్ స్వామి, బాదావత్ వెంకట్రామ్, భూక్యా సేవ్యా, భూక్యా రా ములు,తాళ్లూరి పుల్లయ్య, వాడ వెంకటేశ్వ ర్లు,గుమ్మడి వెంక టేశ్వర్లు, యల్లంకి నాగేశ్వరావు, మోదుగు నరసిం హారావు, ఇస్రం రవి, పదిమల రాం బాబు, శేషగిరి, గణేష్,చందర్, మోహన్ పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి

## –సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్

**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–**
క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండపర్తి నరేష్ అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియం గ్రౌండ్ లో మీడియా లెవెన్,న్యాయవాదుల టీమ్ ఐ.ఎల్.పి.ఏ మధ్య జరిగిన ఫ్రెండ్స్ కప్ క్రికెట్ మ్యాచ్ కు బహుమతి ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మీడియా లెవెన్ జట్టు పై గెలుపొందిన న్యాయవాదుల ఐ.ఎల్.పి.ఏ జట్టుకు ట్రోఫీని అందజేశారు.ఈ సంధర్భంగా సిఐ నరేష్ మాట్లాడుతూ ప్రతీ పోటీల్లో గెలుపు ఓటములు సహజమని, సమాజహితం కోసం నిరంతరం పని చేసే న్యాయవాదులు, మీడియా ప్రతినిధులు ప్రొఫెషనల్ క్రీడాకారులుగా ఆడటం హర్షించదగ్గ విషయమన్నారు, ఐ.ఎల్.పి.ఏ.జట్టు క్రీడాకారులు ఓపెనింగ్ బ్యాటింగ్ చేసిన రాధాక్రిష్ణ,చిన్నికృష్ణ 58 పరుగులు జోడించడం కట్టుదిట్టమైన బౌలింగ్,ఫీల్డింగ్ చేయడం అభినందనీయమన్నారు.ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ టీం మరియు మీడియా లెవెన్ మధ్య జరిగిన



మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఐ.ఎల్.పి.ఏ జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 162 పరుగులు చేయగా 163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన మీడియా లెవెన్ జట్టు 123 పరుగులు మాత్రమే చేయగా ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(ఐ.ఎల్.పి.ఏ) జట్టు 39 పరుగుల తేడాతో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్,న్యాయవాది యెర్రా కామేష్,న్యాయవాదులు జే.గోపి కృష్ణ, సాదిక్ పాషా, మారపాక రమేష్, చిన్ని క్రిష్ణ, దారావత్ రాధాకృష్ణ, వడ్లకొండ హరి, సామంత్, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా రమా జ్యోతి పుట్టినరోజు వేడుకలు

## – బిఆర్ఎస్ జిల్లా నాయకుడు బానోతు కృష్ణ ఆధ్వర్యంలో





**ఏదులాపురం మున్సిపాలిటీ**

**సూర్య మెజర్ న్యూస్:**
ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 26వ డివిజన్ (పెద్ద తండా గిస్క నగర్)లో బిలీఫ్ హాస్పిటల్స్ అధినేత్రి – లీఫ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు మేడం పూడి రమా జ్యోతి పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వినాయక నవరాత్రులను పురస్కరించుకొని శ్రీ సమైక్యత గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదానానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకుడు బానోతు కృష్ణ ఆమె పుట్టినరోజు వేడుకను వేడుకగా జరిపించారు. అలాగే మహిళలతో శాలువల ద్వారా సత్కరించారు . అక్కడ ఉన్న ప్రతి ఒక్కరు హ్యాపీ బర్త్డే మేడం అంటూ శుభాకాంక్షలు తెలిపారు . తొలుత ఆమె విగ్నేశుని వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బానోతు వీరన్న, బానోత్ మోహన్, ఏపూరి తరుణ్ ,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కలెక్టరేట్‌లో డీడీ సత్యనారాయణ పదవీ విరమణ కార్యక్రమం

## – శుభాకాంక్షలు తెలుపిన మాల మహానాడు జిల్లా నాయకులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఐడిఓసి I మీటింగ్ హాల్‌లో సామాజిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ ఉద్యోగ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ మిత్ర బృందం గుడిపూడి కృష్ణయ్య డి.వెంకటేశ్వర్లు, జమ్మివీరబాబు కృష్ణ మల్లేష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు నాయకులు మాట్లాడుతూ, సత్యనారాయణ గారు తన పదవీకాలమంతా సామాజిక సంక్షేమ రంగంలో విశిష్టమైన సేవలందించారని కొనియాడారు భవిష్యత్తులో ఆయను ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.

# మోదీ తల్లి పై రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలి

## –బిజెపి మండల అధ్యక్షులు రమేష్



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –**
కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ మోదీ కుటుంబానికి క్షమాపణ చెప్పాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు జుబ్బురు రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం అయినా నాయకులతో కలిసి మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన ఓటరు ఆధికార్ యాత్ర లో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధాని మోదీ ఆయన తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బిజెపి పార్టీ తరఫున ఖండిస్తున్నామని, తక్షణమే రాహుల్ గాంధీ బహిరంగ క్షమాపణ చెప్పాలని, బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు అంటూ అక్రమ అరెస్టులు చేయడం సబబుగా లేదన్నారు. తల్లి ఎవరికైనా తల్లినని కాంగ్రెస్ కార్యకర్తలు గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగళ్ళ నరసింహ, మొగలి రామకృష్ణ, రాచకొండ వెంకటేశ్వరరావు, బొల్లోజ్ సతీష్ తదితరులు ఉన్నారు.

# బిజెపి నాయకుల అక్రమ అరెస్ట్‌ను ఖండించిన భూక్యా రమేష్



**జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్) –**
మండల బిజెపి పార్టీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చెయ్యడాన్ని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా రమేష్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల ప్రచారంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను బిజెపి పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాహుల్ గాంధీ తీరుకు నిరసన తెలపాలనుకున్న బిజెపి నాయకులను పోలీసులు నిర్బంధించడం దుర్మార్గమని తెలిపారు. శాంతియూత నిరసనకు ప్రయత్నించిన బీజేపీ నాయకులను అరెస్టు చేయడం తగదని మండల అధ్యక్షుడు రమేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రామారావు, గిరిజన మోర్చా అధ్యక్షుడు భూక్యా రవి,యువ మోర్చా అధ్యక్షుడు రాంబాబు పాల్గొన్నారు.

# నేటి పూజా కార్యక్రమంలో శెట్టి దంపతులు:



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
–58 డివిజన్ గత 20 సంవత్సరములుగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా గణపతి ప్రతిష్ఠ మరియు పూజ –కార్యక్రమాలు నిర్వహించడం జరుగుచుంది. నేడు జరిగిన పూజా కార్యక్రమంలో శెట్టి రంగారావు – సత్యావతి దంపతులు పాల్గొని భక్తి శ్రద్ధలతో గణపతిని పూజించటం జరిగింది.. ఈ కార్యక్రమంలో స్థానికులు మరియు కమిటీ సభ్యులు ఆకుతోట ఉపేందర్, తాళ్లూరి సోమయ్య,నాంపల్లి శంకరయ్య,వెంకట నారాయణ ,దేవిశెట్టి వెంకటేశ్వర్లు భావ్ సింగ్,తాళ్లూరి వెంకటేశ్వరరావు, శ్రీదేవి,ఉష మరియు భార్గవి తదితరులు పాల్గొన్నారు.. అనంతరం గాయత్రీ నగర్ నందు ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించిన శెట్టి రంగారావు, పాశం గోపాలరావు, సురేష్, సందీప్ మరియు శ్రీనివాసరావు మరియు గాయత్రి ఉత్సవ కమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలపై అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) పోరాటాలు విజయవంతం

### హర్షం వ్యక్తం చేసిన యూనియన్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు నాయని సైదులు



**ఇల్లందు టౌన్,సూర్య(మేజర్న్యూస్) -** దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలలో జూలై 23 నుంచి సెప్టెంబర్ 17వరకు అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) చేపట్టిన ఆందోళనల ఫలితంగా కోల్ ఇండియా కాంట్రాక్ట్ కార్మికుల కోసం ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నట్లు బీఎంఎస్ జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారనీ ఇది నిజంగా హర్షణీయమని బీఎంఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు నాయని సైదులు అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ 31జూలై 2025న జరిగిన 481వ కోల్ ఇండియా బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో చట్టబద్ధమైన నిబంధనలు, ఇప్పటికే ఉన్న ప్రయోజనాలతో పాటు కాంట్రాక్ట్ కార్మికులకు అదనపులాభాలు కల్పించేందుకు ఆమోదం లభించిందని తెలియజేశారు. కోల్ ఇండియా బోర్డు తీసుకున్న ముఖ్య నిర్ణయాల్లో కాంట్రాక్ట్ కార్మికులను ప్రత్యేక శిబిరాల ద్వారా బీమా పథకాలలో నమోదు చేయడానికి చర్యలు చేపట్టడం, క్వార్టర్స్, గృహ సౌకర్యం, కాంట్రాక్టు కార్మికుల పిల్లలకు విద్యాసౌకర్యం, వైద్యసౌకర్యం, సీఐఎల్ అవగాహన ఒప్పందం ప్రకారం సాధారణ బ్యాంకు జీతం ఖాతా నుండి కార్పొరేట్ జీతం ప్యాకేజీ పథకానికి మార్చడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి కాంట్రాక్ట కార్మికులలో అవగాహన కల్పించి, అందరికీ కవరేజ్ ఉండేలా విస్తరించడం, కార్మికులు వ్యక్తుల సమిష్టి శ్రేయస్సు, ఆర్థిక అవసరాల కోసం సహకార సంఘాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని, కుటుంబ సమగ్రవృద్ధి కోసం, కాంట్రాక్ట్ కార్మికుల జీవిత భాగస్వాముల విద్యాస్థాయిని పెంచే ప్రయత్నాలు జరగాలనే పలు అంశాలపై బీఎంఎస్ విజయం సాధించిందని కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియాలో అమలులోకి వచ్చిన ఈనిర్ణయాలను సింగరేణిలో కూడా యాజమాన్యం తక్షణమే అమలుచేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బలంగా డిమాండ్ చేస్తోందనీ బీఎంఎస్ ఇల్లందు ఉపాధ్యక్షులు నాయని సైదులు పేర్కొన్నారు.

## పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఐఎన్టీయూసీ సెంట్రల్ కార్యదర్శి ఖాజా గౌస్ మొయినుద్దీన్



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) -** సింగరేణి ఇల్లందు ఏరియా జేకే ఓసీ నందు ఈపీ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న కుమార్ సింగ్(భోళా) పదవీ విరమణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ నేపథ్యంలో జేకే ఓసీ నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమానికి ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్, ఐఎన్టీయూసీ జాతీయ కమిటీ కార్యదర్శి ఖాజా గౌస్ మొయినుద్దీన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ మేరకు పదవీ విరమణ చెందుతున్న కుమార్ సింగ్ భోళాకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో 38 సంవత్సరాలు సేవలందించి ఇల్లందు జెకె మెయిన్ ఓసిలో ఈపీ ఆపరేటర్గా విధులు నిర్వర్తించి అధికారులు, కార్మికులందరి మన్ననలు పొందిన వ్యక్తి కుమార్ సింగ్ అని కార్మికనేత ఖాజా గౌస్ కొనియాడారు. ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని శేషజీవితాన్ని కుటుంబంతో సంతోషకర వాతావరణంలో గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఖాజా గౌస్ మొయినుద్దీన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఉద్యోగులు జమీల్, సల్మాన్, మధు, విజయ్, రాము, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం ఎంతో పవిత్రమైనది

### రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

### గణపతి నవరాత్రి మహోత్సవ మండపాల వద్ద అన్నదానాల్లో పాల్గొన్న కొత్వాల



**పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్) -** అన్ని దానాల్లో కెల్లా అన్నదానం ఎంతో పవిత్రమైనదని, ఆదిదేవుడు గణేశునికి ఎంతో ప్రీతికరమైనదని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గణేష్ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పాల్వంచలోని పలు మండపాల వద్ద ఆదివారం జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో కొత్వాల ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని పాలకోయ్య తండాలో, పాత పాల్వంచలో మైసమ్మతల్లి గుడి వద్ద, మంగబావి వీధిలో, హరిజన వాడ సాయి నగర్ లో, రజక వీధిలో, కేటిపిఎస్ 'ఏ ' కాలనీల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాలను కొత్వాల ప్రారంభించారు. ఆయా మండపాల వద్ద గణేశునికి పూజలు చేశారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్నదానం చేస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని, భగవంతుని సాక్షాత్కారం లభిస్తుందన్నారు. నిత్యం భగవంతుని కొలిస్తే శుభం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కొత్వాల ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, అలెక్స్, మండపాల నిర్వాహకులు మసనం శరత్, వంగా రమేష్, కోసూరి కిరణ్ కుమార్, చెరుకు అశోక్, వేణు, బొందిల బాలాజీ, అపరిచింతల సంతోష్, బండారు తేజ, గంగపురి శశి, పగిడిపెల్లి నాగేంద్రం, గంగపురి సతీష్, గౌరిశెట్టి గణేష్, గౌరిశెట్టి రంజిత్ కుమార్, జెల్ల ప్రన్నవ్ కాంత్, రాపెల్లి రాజేష్, నిమ్మల బ్రహ్మం, నిమ్మల మల్లిఖార్జున్, ఊటుకూరి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా సెక్యూరిటీ యూనియన్ నూతనకమిటీ ఎన్నిక



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్తగూడెం కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సెక్యూరిటీ గార్డ్ యూనియన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.సోమన్న, రాష్ట్ర అధ్యక్షులు టి.సాంబయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.రాము, రాష్ట్ర కార్యదర్శి ఎస్.రమేష్, ముఖ్య అతిథి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. కిరణ్ కుమార్ హాజరై కొత్త కమిటీల కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది.నూతనంగా ఏర్పాటైన కమిటీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులుగా కే సుబ్రహ్మణ్య చారి(సిఐటియు జిల్లా అధ్యక్షులు), భద్రాద్రి.కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా సిహెచ్.లక్ష్మయ్య, కార్యదర్శి గా మాలోత్ రవీందర్, ఉపాధ్యక్షులుగా ఎస్.మహేశ్వరరావు, రంజిత్, సహాయ కార్యదర్శులుగా నవీన్,శేఖర్, కోశాధికారిగా సిహెచ్.బాలాజీ, ఈసీ మెంబర్లు ప్రకాష్, జానకిరామ్ ,శోభారాణి ,మునీర్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సభలో సెక్యూరిటీ గార్డ్స్ వారి జీతభత్యాలు, సమస్యల గురించి చర్చించడం జరిగినది.

## సురేష్ బాబు తోటమల్లకు "తెలుగు తేజం " పురస్కారం ప్రధానం



**భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్న్యూస్)-** పట్టణానికి చెందిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు సురేష్ బాబు తోటమల్లకు "తెలుగు తేజం" పురస్కారం ప్రధానం చేశారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్లోని పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం లోని భువన చంద్ర టౌన్ హాల్ లో వ్యావహారిక భాషా పితామహుడు రామమూర్తి పంతులు జయంతి తెలుగు సాహితీ సంబరాలలో స్థానిక ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద్ బాబు,శ్రీశ్రీ కళావేదిక సీఈఓ డా.కత్తిమండ ప్రతాప్లు ఈ పురాస్కారం అందచేశారు .తెలుగు భాషా సాహిత్య అభివృద్ధికి సురేష్ బాబు చేస్తున్న కృషిని వక్తలు కొనియాడరు.ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ అవార్డులు భాధ్యతలను పెంచుతాయని సాహిత్య అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు.సురేష్ బాబు పలు అవార్డులు సాదించి పిఆర్ టియూ సంఘానికి ,భద్రాచలం పట్టణానికి మంచి పేరు తెస్తున్నారని నాయకులు ధనుకొండ శ్రీనివసరావు ,పొడపాటి శ్రీనివసరావు ,బి .కృష్ణ ఏ .వి .సీతారాం లు అభినందనలు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నేత షేకు జాని కన్ను మూత



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్న్యూస్)-** తెలంగాణ తొలి ఉద్యమ నేత, ఆళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన షేక్ జానీ (63) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం వారి స్వగృహంలో మృతి చెందారు. ఉమ్మడి గుండాల మండలంలో మొదటిసారిగా బిఆర్ఎస్ జెండాను పట్టిన వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉంది. ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్కె బాబా తండ్రి అయిన జాని మృతి పార్టీకి తీరని లోటని మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారావు, కోపరేట్ చైర్మన్ రామయ్య, పలువురు పార్టీ నాయకులు సంతాపం తెలిపి ఆయన భౌతికాయానికి నివాళులర్పించారు.

## విలేకరులపై భౌతిక దాడులు చేయడం దారుణం

### కెవిపిఎన్ భద్రాద్రి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాయి రాజా



**చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)-** చంద్రుగొండ పత్రికా విలేకరుల పై భౌతిక దాడులు జరపడం సరైనది కాదని కెవిపిఎన్ (కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం) భద్రాద్రి జిల్లా కార్యదర్శి వర్గ నభ్యులు రాయి రాజా, జిల్లా కమిటీ నభ్య మిరియాల మోహన్ లు ఖండించారు. ఆదివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొని వచ్చి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సంధానకర్తగా వ్యవహరించే పత్రిక విలేకరులపై దాడులు చేయడం దారుణమన్నారు. నియోజకవర్గానికి మండలానికి పేద ప్రజలకు నరిపడా ఇండ్లు ఇవ్వకపోగా తిరిగి వారి పైన భౌతిక దాడులు నరైన మార్గం కాదని ప్రజలను మెప్పించాల్సింది పోయి వారిపై దాడులు చేయడం దారుణమన్నారు. కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘంగా తాము దీనిని ఖండిస్తున్నామన్నారు. పాలక ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలను రద్దుచేసి లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## పాల్వంచ డిపి యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** పాల్వంచ పట్టణంలో శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రుల సందర్భంగా డిపి యూత్ వారి ఆధ్వర్యంలో శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రుల్లో 5వ రోజు భాగంగా. ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. తెలుగింటి సంప్రదాయ నిధి సాంప్రదాయంలో తలపించిన శ్రీనగర్ కాలనీ మహిళలు ఎంతో. పోటీ పోటీగా ముగ్గులలో వారి సత్తా చాటుకుని. ఫస్ట్ సెకండ్ థర్డ్. విజేతలగా నిలబడ్డారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, త్రివేణి స్కూల్ ఇంచార్జ్. బిక్కుమల్ల కవిత, పాల్గొన్నారు.

## గణేష్ మహిళా ఉత్సవ కమిటీని అభినందించిన లగడపాటి రమేష్ చంద్



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని శ్రీనగర్ కాలనీ అంగన్వాడి సెంటర్ వద్ద మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో పూజా కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ మహిళలు ఐకమత్యంతో విజయవంతంగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతూ అందరికీ ఆదర్శంగా ఉంటున్నారన్నారు.మహిళా కమిటీ ఆధ్వర్యంలో జరిగే ప్రత్యేక కార్యక్రమానికి నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి శుభాశీస్సులతో మన గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యూత్ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాంపట్నం గ్రామస్తుల వనభోజనాలు





**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని సీతారాంపట్నం గ్రామస్తులు కుటుంబ సమేతంగా ఆదివారం ఆడమ్స్ ఇంజనీరింగ్ కాలేజీ మామిడి తోటలో వనభోజనాలు కార్యక్రమం లో పాల్గొన్నారు.గ్రామస్థులు అందరూ కుటుంబ సమేతంగా వనభోజనాలు లో పాల్గొని పిల్లలు, పెద్దలు అందరూ ఆట పాటలతో సంతోషంగా గడిపారు. వనభోజనాలు అనేది ప్రజలు బంధుమిత్రులతో కలిసి ప్రకృతి ఒడిలో వంటలు చేసుకుని, భోజనాలు చేసే ఒక సంప్రదాయ కార్యక్రమం అని ఇది ఆహ్లాదకరమైన వాతావరణంలో భోజనం చేయడంతో పాటు, కులాలు, సంఘాలు కలిసికట్టుగా కార్యక్రమాలు నిర్వహించడానికి అవకాశం కల్పిస్తుంది అని గ్రామస్తులు అందరూ కలిసి వనభోజనాలు లో పాల్గొనడం సీతారాంపట్నం గ్రామ ఐక్యతను తెలియజేసిందని నిర్వాహకులు అన్నారు.

## 15 మంది కూలీలకు అస్వస్థత



**టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోని తొమ్మిదో మైల్ తండా సమీపంలో మిరప చేనులో మిరప నారు నాటడానికి వెళ్లిన 15 మంది కూలీలు అస్వస్థకు గురైన సంఘటన ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన విరుల ప్రకారం 9వ మైలు తండా గ్రామానికి చెందిన ఓ రైతు ఆదివారం మిర్చి తోట వేయుటకు అదే గ్రామానికి చెందిన 15 మంది కూలీలతో తోట వేయిస్తుండగా ఆ రైతు గతంలో ఓ బిందెలో కలుపు మందు కలిపి పిచికారి చేసినట్లు తెలిసింది. అది గమనించక ఆ బిందెను కడగకుండా మంచినీరు పట్టడంతో ఆ మంచి నీటిని ఆ కూలీలు తాగడంతో అస్వస్థకు గురైనట్లు తెలిపారు. అస్వస్థకు గురైన కూలీలను కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.

## గణేష్ మండపాలను సందర్శించిన ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి కార్మిక ప్రాంతమైన గౌతమ్ పూర్, ఇంక్లైన్ కాలనీలలోని గణేష్ మండపాలను ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆదివారం సందర్శించారు.ఈ క్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ ఆ విఘ్న వినాయకుడి ఆశీస్సులతో కార్మికులందరూ, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలతో, ప్రశాంత జీవనం సాగించాలని కోరారు.ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీలో ఉన్న



మహిళలు, భక్తులు, నాయకులు కార్యకర్తలు ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ పోరాటానికి ఘన విజయం

### బిఎంఎస్ జాతీయ నాయకులు కొత్త కాపు లక్ష్మారెడ్డి

### హర్షం వ్యక్తం చేసిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ నాయకులు



**కొత్తగూడెం సింగరేణి, ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-** దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలలో జూలై 23 నుంచి సెప్టెంబర్ 17 వరకు అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) చేపట్టిన ఆందోళనల ఫలితంగా, కోల్ ఇండియా కాంట్రాక్ట్ కార్మికుల కోసం ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నట్లు బీఎంఎస్ జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2025 జూలై 31న జరిగిన 481వ కోల్ ఇండియా బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో చట్టబద్ధమైన నిబంధనలు, ఇప్పటికే ఉన్న ప్రయోజనాలతో పాటు కాంట్రాక్ట్ కార్మికులకు అదనపు లాభాలు కల్పించేందుకుఆమోదం లభించిందనీ అన్నారు.కోల్ ఇండియా బోర్డు తీసుకున్న ముఖ్య నిర్ణయాలను ఆయన ఈ విధంగా తెలియజేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన,కాంట్రాక్ట్ కార్మికులను ప్రత్యేక శిబిరాల ద్వారా కింది బీమా పథకాలలో నమోదు చేయడానికి చర్యలు చేపడతారని అన్నారు. ప్రధాని జీవన్ జ్యోతి బీమా యోజన (పిఎంజెజెబివై), ప్రధాని సురక్ష బీమా యోజన (పీఎం ఎస్బివై), ఇండియా పోస్ట్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ (ఐపీఎ ఐ),క్వార్టర్స్, గృహ సౌకర్యం, మూడు సంవత్సరాల లోపు కాంట్రాక్టులకు అవసరమైతే కాంట్రాక్టర్ల కార్మికుల కోసం శిబిరాలు నిర్మించడానికి స్థలాన్ని సంస్థలు అందజేస్తాయన్నారు. మూడు సంవత్సరాల కంటే ఎక్కువ కాంట్రాక్టులకుమిగులు క్వార్టర్లను కో-టెర్మినస్ ప్రాతిపదికన (కాంట్రాక్ట్ కాలవ్యవధి వరకు) లీజుపై ఇవ్వడానికి అనుమతి, నామమాత్రపు అద్దె మరియు కాషన్ డిపాజిట్ ఆధారంగా ఉంటుందని, సాధ్యమైన చోట ప్రస్తుత క్వార్టర్లను కాంట్రాక్టర్ల కార్మికులకు గృహ సౌకర్యంగా వినియోగించు కోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సిల్, అనుబంధ సంస్థల సంస్థలలో కనీసం ఒక సంవత్సరం పాటు పనిచేస్తున్న కాంట్రాక్టర్ కార్మికుల పిల్లలకు (సీఎం పిఎఫ్/ఈపీఎఫ్ ఖాతా ద్వారా నిర్ధారించబడుతుంది) క్రింద పేర్కొన్న వివరాల ప్రకారం విద్యా సౌకర్యం అందించబడుతుందనీ అన్నారు. కంపెనీ నిధులతో నడిచే పాఠశాలల్లో, రెగ్యులర్ ఉద్యోగుల పిల్లలతో సమానంగా సబ్సిడీ రేట్లకు ట్యూషన్ ఫీజులు వసూలు చేయవచ్చు.ఐఐటిలు, ఎన్ ఐ టిలు/ప్రభుత్వ వైద్య/ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలు/ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలు పొందే కాంట్రాక్టర్ కార్మికుల పిల్లలకు ట్యూషన్ ఫీజులో 50% వరకు ఆర్థిక సహాయం అందించవచ్చునని, అటువంటి విద్యార్థులను అభినందించడం కూడా పరిగణనలోకి తీసుకోబడుతుందనీ తెలిపారు.కంపెనీ ఆసుపత్రులు/ డిస్పెన్సరీలలో, కాంట్రాక్టు వ్యవధితో పాటు, కాంట్రాక్టర్ కార్మికుల జీవిత భాగస్వామి మరియు 18 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న పిల్లలకు ఓపిడి వైద్య సౌకర్యాలు విస్తరించబడతాయనీ తెలిపారు.సిల్ అవగాహన ఒప్పందం ప్రకారం సాధారణ బ్యాంకు జీతం ఖాతా నుండి కార్పొరేట్ జీతం ప్యాకేజీ పథకానికి మార్చడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి కాంట్రాక్టర్ల కార్మికులలో అవగాహన కల్పించి, అందరికీ కవరేజ్ ఉండేలా విస్తరించాలన్నారు. కాంట్రాక్టర్ కార్మికుల పిల్లలు పోటీ పరీక్షలలో మెరుగ్గా రాణించడానికి మరియు మెరుగైన కెరీర్ ఎంపికలను ఎంచుకోవడానికి సహాయపడటానికి సిఎస్ఆర్ కింద ట్యుటోరియల్ తరగతులను ఏర్పాటు చేయాలనీ సూచించారు. కాంట్రాక్టర్ల కార్మికులకు, కుటుంబ సభ్యులకు ఆర్థిక అక్షరాస్యతపై సరైన శిక్షణ అందించాలనీ,తద్వారా వారు డబ్బును సరిగ్గా ఉపయోగించడం మరియు భవిష్యత్తు కోసం పొదుపు చేయడం నేర్చుకుంటారన్నారు.కాంట్రాక్టర్ల కార్మికులకు మద్యపానం, జూదం, విచక్షణారహితంగా రుణాలు తీసుకోవడం వంటి అలవాట్లకు పాల్పడటం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి కాలానుగుణంగా అవగాహన కల్పించాలనీ తెలిపారు.కాంట్రాక్టర్ల కార్మికులు వ్యక్తుల సమిష్టి శ్రేయస్సు, ఆర్థిక అవసరాల కోసం సహకార సంఘాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలనీ, కుటుంబం సమగ్ర వృద్ధి కోసం, కాంట్రాక్టర్ కార్మికుల జీవిత భాగస్వాముల విద్యా స్థాయిని పెంచే ప్రయత్నాలు సిఎస్ఆర్ కింద జరగాలనీ, కాంట్రాక్టర్ల కార్మికులపై ఆధారపడిన వారి నైపుణ్యాభివృద్ధికి సి ఎస్ ఆర్ లేదా ఇతరత్రా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.వృత్తిపరమైన ఆరోగ్య ప్రమాదాలకు వ్యతిరేకంగా సకాలంలో జోక్యం చేసుకోవడానికి కాంట్రాక్టర్ల కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యుల కోసం కంపెనీ వైద్యులు త్రైమాసిక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసే సౌకర్యం,వంట కోసం బొగ్గును మండించడం వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి కాంట్రాక్టర్ కార్మికుల కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలనీవారిని ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద నమోదు చేసుకోవడానికి ప్రోత్సహించ వచ్చునని అన్నారు. ఎస్సీఎల్ లో చేసినట్లుగా, కాంట్రాక్టర్ల కార్మికుల కోసం సంవర్ధన్ అని పిలువబడే వార్షిక క్రీడా ఉత్సవాన్ని ఇతర అనుబంధ సంస్థలలో కూడా ప్రవేశపెట్టనున్నారనీ, కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియాలో అమలులోకి వచ్చిన ఈ నిర్ణయాలను సింగరేణిలో కూడా తక్షణమే అమలు చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్-బిఎంఎస్) బలంగా డిమాండ్ చేస్తోందనీ తెలిపారు. అఖిల భారతీయ కధాన్ మజ్దూర్ సంఘ్ విజయం పట్ల సెక్రటరీ, ఏబీకేఎంఎస్, జెబిసిసిఐ మెంబర్ పి. మాధవ నాయక్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి ఎస్ పవన్ కుమార్, ఎస్సీకేఎంఎస్ స్టాండటైజేషన్ కమిటీ మెంబర్,యాదగిరి సత్తయ్య అధ్యక్షులు ఎస్సీకేఎంఎస్,అప్పాని శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీకెఎంఎస్,యతిపతి సారంగపాణి, ప్రధాన కార్యదర్శి ఎస్సీకేఎంఎస్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్, ఎస్సీకేఎంఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు నాయని సైదులు హర్షం వ్యక్తం చేశారు.

# అంబేద్కర్ భవన్ పనులు పూర్తి చెయ్యాలి

**మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్‌రాజ్ డిమాండ్**



**భద్రాచలంఆర్‌సి, సూర్య( మేజర్ న్యూస్) –** మాలమహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక ఏఎంసి కాలనీలో నిర్వహించారు.ఆదివారం జరిగిన సమావేశమునకు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజు పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆయన అన్నారు.సిపిఎం ఎమ్మెల్యే సున్నం రాజయ్య ఎమ్మెల్యే రూ 44లక్షలు నిధులు ప్రభుత్వము నుండి విడుదల చేపించిన కూడా అంబేద్కర్ భవన నిర్మాణం పూర్తి కాకపోవడం బాధాకరమన్నారు. వీర అంబేద్కర్ భవనం నిర్మాణం పూర్తి అయితే 59 షెడ్యూల్ లాల వారికి ఉపయోగపడుతుందని, తెలిపారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే చోరవతో ఆగిపోయిన భవన నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేయించాలని కోరారు. భద్రాచలం పట్టణంలో 30 సంవత్సరాల నుంచి ఎస్సీ కమ్యూనిటీ హాలు పై దళితులు పెట్టుకున్న ఆశలన్నీ నిరాశలుగా మిగిలిపోతున్నాయని ఎస్సీ కమ్యూనిటీ హాలు కట్టించి దళితుల కు ఉపయోగపడేలాగా సహకరించాలని కోరారు.కమ్యూనిటీ హాల్ ఉంటే 59 షెడ్యూల్ కులాల వారికి పెండ్లిల్లు, ఫంక్షన్స్, ఎటువంటి అయిన శు భకార్యములు జరుపుకొనుటకు అందుబాటులో ఉంటుందని అన్నారు.ప్రైవేటు ఫంక్షన్ హాల్లో అద్దెలు కట్టలేని స్థితిలో ఫంక్షన్లు జరుపుకోవడం కష్టంగా ఉందని తెలిపారు.ఐదు సంవత్సరాల క్రితం కమ్యూనిటీ ఆలు శాంక్షన్ అయ్యి 44 లక్షల నిధులు వచ్చిన తరువాతనే పనుల ప్రారంభించారన్నారు. తరువాత కూడా ప్రభుత్వం నుంచి రెండవసారి కొంత ఫండ్ మంజూరు అయ్యింది.ఆ నిధులు ఎటు పోయినాయి.ఆ కమ్యూనిటీ హాల్ పూర్త అవలేదు మధ్యలోనే వదిలేశారు. దీనికి బాధ్యులు ఎవరు. కాంట్రాక్టర్ లేక ఎవరు బాధ్యులుఅనేది ప్రజలకు, దళిత కులాల వారికి తెలియపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేగల వంశీ, బర్ల రామకృష్ణ, కుసిన్ శ్యాము, బన్నీ, చీకటి దసింబాబు, శ్రీనివాస్, జయరాజ్, శాంతిరాజ్,యేసు, స్వామి, వేలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో సత్తా చాటిన జిల్లా అథ్లెటిక్స్






38 పతకాలు సాధించిన జిల్లా అథ్లెట్లు

**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబానగర్ ,పాలమూరు యూనివర్శిటీ స్టేడియంలో ముగిసిన రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్ చంపియన్షిప్ పోటీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు జట్టు పాల్గొని సత్తా చాటి 38 పతకాలు గెలుపొందారని ఇందులో 11 బంగారు పతకాలు ,17 రజిత పతకాలు ,10 కాంశ్య పతకాలు ఉన్నయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్‌సెక్రెటరి కె.మహిధర్ తెలిపారు. ఈ సందర్భముగా తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే. సారంగపాణి, జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి , ద్రోణాచార్య అవార్డు గ్రహిత జాతియ కోచ్ నాగపురి రమేశ్ ,జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు గొట్టపు రాదా కృష్ణ పతకాలు గెలుపొందిన విజేతలను,చీఫ్ కోచ్ పి .నాగేందర్ ,అథ్లెటిక్ కోచ్ లు జె.గిరి ప్రసాద ,డి మల్లికార్జున్ ,నాగరాజు , ప్రసాద లను అభినందించారు. విజేతల వివరాలు …పినపాక కు చెందిన తోలెం శ్రీ తేజ ,200 మీటర్ల పరుగుపందెం మరియు హై జంపు లో రెండు బంగరు పతకాలు , భద్రచలం కు చెందిన ఎం.శ్రీ విద్య దొర 80 మీటర్ల హర్డిల్స్ లో బంగారుపతకం మరియు లాంగ్ జంపు లో రజిత పతకం,కొత్తగూడెం కు చెందిన జరుపుల దీక్షిత్ 60 మీటర్ల పరుగుపందెం లో బంగారు పతకం మరియు పెంటత్లోని లో రజిత పతకం , ఎం.సంగీత 10 కిలోమీటర్ల నడక పోటిలలో బంగారుపతకం, ఎం అఖిల్ 3000 మీటర్ల పరుగుపందెంలో రజిత పతకం.1500 మీటర్ల పరుగుపందెంలో రజిత పతకం ,ఎం.ఇందు 3000 మీటర్ల పరుగుపందెంలో బంగరు పతకం ,4×400 మీటర్ల మిక్సడ్ రిలే లో సింధు ,ఇందు ,అభినవ్ ,అఖిల్ లు బంగరు పతకాలు ,పాల్వంచ కు చెందిన సిద్ది వినయ్ హై జంపులో బంగారు పతకం ,కొత్తగూడెంకు చెందిన వందన డిస్కస్, షాట్ పుట్ త్రో రెండు రజిత పతకాలు ,పాయం ఉషారాణి 5000 మీటర్ల పరుగుపందెం లో రజిత పతకం , పాల్వంచ కు చెందిన ఆర్ .అభినవ నాయక్ ,110 మీటర్ల హర్డిల్స్ మరియు 400 మీటర్ల హర్డిల్స్‌లో రెండు రజత పతకాలు భద్రాచలంకి చెందిన బి.వృద్విక, కిడ్స్ జవెలిన్ త్రోలో రజిత పతకము , భద్రాచలేం కు చెందిన సక్ .అమ్రిన్ జవెలిన్ లో రజిత పతకం మరియు 100 మీటర్ల హర్డిల్స్‌లో కాంశ్య పతకం ,కాచనపల్లి కి చెందిన ఈ .వెన్నెల ట్రైయాతలాన్‌లో రజిత పతకం ,శృతిహసన్ ట్రైయాతలాన్ లో కాంశ్య పతకాలు, కిన్నెరసాని కి చెందిన కె.దిలీప్ ట్రైయాతలాన్ లో రజిత పతకం ,4×400 మీటర్ల రిలే లో అఖిల్ ,అభినవ్ ,వినయ్,స్వమిత్ లు రజిత పతకాలు, 4×100 మీటర్ల రిలే పరుగుపందెం లో అభినవనాయక్ ,సిద్ది వినయ ,మనోజకుమార్,డీకేశ్ సౌమిత లు కాంశ్య పతకాలు , పాల్వంచ కు చెందిన బి .డీకేశ్ సౌమిత ,110 మీటర్ల హర్డిల్స్ లో కాంశ్య పతకం ,బి .సిద్ది వినయ ,ట్రిపుల్ జంపు లో కాంశ్య పతకం ,ఎం.పవన్ 400 హర్డిల్స్ లో కాంశ్య పతకం .కొత్తగూడెం కు చెందిన ఎం.సింధు 400 మీటర్ల పరుగుపందెం లో కాంశ్య పతకం,విద్య శ్రీ జవెలిన్ లో కాంశ్య పతకం గెలుపొందారని తెలిపారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా సెక్యూరిటీ యూనియన్ నూతనకమిటీ ఎన్నిక



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్తగూడెం కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సెక్యూరిటీ గార్డ్ యూనియన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.సోమన్న, రాష్ట్ర అధ్యక్షులు టి.సాంబయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.రాము, రాష్ట్ర కార్యదర్శి ఎస్.రమేష్, ముఖ్య అతిథి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. కిరణ్ కుమార్ హాజరై కొత్త కమిటీల కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది.నూతనంగా ఏర్పాటైన కమిటీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులుగా కే సుబ్రహ్మణ్య చారి(సిఐటియు జిల్లా అధ్యక్షులు), భద్రాద్రి.కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా సిహెచ్.లక్ష్మయ్య, కార్యదర్శి గా మాలోత్ రవీందర్, ఉపాధ్యక్షులుగా ఎస్.మహేశ్వరరావు, రంజిత్, సహాయ కార్యదర్శులుగా నవీన్,శేఖర్, కోశాధికారిగా సిహెచ్.బాలాజీ, ఈసీ మెంబర్లు ప్రకాష్, జానకిరామ్ ,శోభారాణి ,మునీర్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సభలో సెక్యూరిటీ గార్డ్స్ వారి జీతభత్యాలు, సమస్యల గురించి చర్చించడం జరిగినది.

# గనుల్లో భద్రత పెంపుదలకు పటిష్టమైన చర్యలు

**సింగరేణి కార్మిక సంఘాల సూచనలను పరిగణలోకి తీసుకుంటాం**

**రక్షణ త్రైపాక్షిక సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్**

**రక్షణే ప్రథమం.. రక్షణే ఎల్లప్పుడు.. రక్షణే చివరివరకు..**




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్ )–** గనుల్లో భద్రత పెంపుదలకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని కార్మిక సంఘాలు చేసిన సూచనలను పరిగణలోకి తీసుకొని అవసరమైన చర్యలను తక్షణమే తీసుకుంటామని సింగరేణి సంస్థ చైర్మన్ ,ఎండి ఎన్.బలరామ్ తెలియజేశారు. ఆదివారంఎం ఎన్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన 49వ రక్షణ త్రైపాక్షిక సమీక్ష సమావేశంలో ఆయన డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ అధికారులు, గుర్తింపు, ప్రాతినిధ్య కార్మికసంఘాల ప్రతినిధులు, సింగరేణి అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. సమావేశానికి డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉజ్వల్ థా అధ్యక్షత వహించారు. అనంతరం సి అండ్ ఎండీ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉత్పత్తిలో ఆదర్శప్రాయంగా ఉందని, అలాగే రక్షణలో కూడా ప్రమాద రహిత కంపెనీగా రూపుదిద్దాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, ప్రతి కార్మికుని ప్రాణాలు ఎంతో విలువైనవని జరగకుండా, ప్రమాదాలను నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని, అలాగే యాజమాన్యంతో పాటు కార్మికులు కూడా రక్షణను ఖచ్చితంగా పాటించాలని కోరారు. ప్రాణనష్టం చాలా ప్రమాదాల్లో నిర్లక్ష్యం, నిర్లిప్తత వల్లే చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రక్షణ లేని పని ప్రదేశాల్లో విధులు నిర్వహించమని యాజమాన్యం ఎప్పుడూ ఒత్తిడి చేయబోదని అదే సమయంలో ప్రతీ ఒక్కరూ కూడా స్వీయ రక్షణ అత్యంత ముఖ్యమన్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. అలాగే మహిళా ఉద్యోగులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, వారి రక్షణ తప్పనిసరిగా సంస్థ చూసుకుంటుందని తెలియజేశారు.ఈ సమావేశంలో గనుల్లో రక్షణ పెంపుదలకు కార్మిక సంఘాలు అనేక సూచనలు చేశాయి. నాణ్యమైన హెల్మెట్లు, బూట్లు సరఫరా చేయాలని, వైద్య సేవలు పెంపుదల, క్యాంటీన్లలో మెరుగైన సౌకర్యాలు. కొత్త యంత్రాల కొనుగోలు, ఆధునీకరణ, అవసరమైన సిబ్బంది నియామకం వంటి అనేక అంశాలపై గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ , ఐ ఎన్ టి యూ సి సెక్రెటరీ జనరల్జనక్ ప్రసాద్ , ఇతర నాయకులు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో మహిళలకు భూగర్భంలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలియజేశారు.అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉజ్వల్ థా, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ టి.ఆర్. కన్నన్ ఇతర డి.జి.ఎం.యస్. అధికారులు సింగరేణి వ్యాప్తంగా రక్షణ పెంపుదలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, కార్పొరేట్ జనరల్ మేనేజర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ డిపి యూత్ ఆద్వర్యంలో ముగ్గుల పోటీ



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ పట్టణంలో శ్రీ వరసిద్ది వినాయక నవరాత్రుల సందర్భంగా డిపి యూత్ వారి ఆధ్వర్యంలో శ్రీ వరసిద్ది వినాయక నవరాత్రుల్లో 5వ రోజు భాగంగా.ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. తెలుగింటి సంప్రదాయ నిధి సాంప్రదాయంలో తలపించిన శ్రీనగర్ కాలనీ మహిళలు ఎంతో. పోటీ పోటీగా ముగ్గులలో వారి సత్తా చాటుకుని. ఫస్ట్ సెకండ్ థర్డ్. విజేతలగా నిలబడ్డారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, త్రివేణి స్కూల్ ఇంచార్జ్. బిక్కుమల్ల కవిత, పాల్గొన్నారు.